RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.


9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 220 ఆదివారం 09 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

అదానీ, అంబానీలతో

# మహిళలు పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతాం

- కోఠిలో చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో రూ.550 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన
- విద్యార్థినులు అంతర్జాతీయ వర్సిటీలతో పోటీపడాలి
- ఆర్టీసీకి మహిళల అభివృద్ధి కోసమే స్వయం సహాయక సంఘాల ద్వారా 100 ఎలక్ట్రిక్ బస్సులు
- మహిళలకు అవకాశం లభిస్తే వారు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు




మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వ్యాపారరంగంలో అదానీ, అంబానీలతో రాష్ట్ర మహిళలు పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతున్నామని ప్రకటించారు. చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.రూ.550కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన : హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పలు అభివృద్ధి - మిగతా 2 లో

అఖిలపక్ష ఎంపీల సమావేశంలో

## కీలక అంశాలపై చర్చ




- ★ కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ అంశాలు, నిధులు, హామీలపై చర్చ
- ★ సమావేశానికి రావాలని బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలను ప్రత్యేకంగా ఆహ్వానించినా రాలేదు
- ★ రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాల్సిన అవసరం ఉంది
- ★ సమావేశానికి హాజరైన ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్




## 24 గంటల్లో భారీగా పెరిగిన ముఖేష్ అంబానీ ఆదాయం

- ❄ అంబానీ నికర విలువ 24 గంటల్లో 2.92 బిలియన్ డాలర్లు సుమారు రూ. 25 వేల కోట్లు
- ❄ ప్రపంచంలోని టాప్ 10 ధనవంతులలో 7 మంది నష్టాలను చవిచూశారు
- ❄ ప్రముఖ దిగ్గజాలకు నష్టం

ఆఖరి 50 మీటర్లు

## యమ డేంజర్




- ▸▸ రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేస్తామన్న మంత్రి
- ▸▸ సొరంగంలో చిక్కుకున్న 8 మంది ఆచూకీ కనిపెట్టేందుకు కొనసాగుతున్న చర్యలపై మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ▸▸ ఆ 50 మీటర్లే సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నాయని వెల్లడి
- ▸▸ ఆచూకీ తెలియకుండా పోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

# ఈ ప్రపంచంలో అత్యంత సంపన్నుడను నేనే

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన మంత్రి
- కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్ల ఆశీస్సులు తనలైఫ్ అకౌంట్‌లోకి
- వారి ఆశీస్సులు పెరుగూతునే ఉన్నాయి
- ప్రపంచంలో తనకంటే ధనవంతుడు మరొకరు లేరు
- జి-సఫల్, జి-మిత్రతో సహా పలు పథకాలు ప్రారంభం
- లఖ్‌పతి దీదీ సర్టిఫికెట్లు ప్రదానం
- మహిళా దినోత్సవంలో ప్రధాన మంత్రి మోదీ



మహిళాభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్ల ఆశీస్సులు తన లైఫ్ అకౌంట్‌లోకి వచ్చిచేరాయని, నిరంతరం వారి ఆశీస్సులు పెరుగూతునే ఉన్నాయని, ప్రపంచంలో తనకంటే ధనవంతుడు మరొకరు లేరని మోదీ అన్నారు. మహిళా దినోత్సవంలో భాగంగా గుజరాత్‌లోని నవసరి జిల్లాలో జి-సఫల్, జి-మిత్రతో సహా పలు పథకాలను ప్రధాని ప్రారంభించారు. లఖ్‌పతి దీదీలతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, - మిగతా 2 లో

మహిళలు కోటీశ్వరులు కాదు..

# అప్పులపాలయ్యే పరిస్థితి

- మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి
- మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాధికారులుగా చెయ్యని చేతగాని సర్కారు
- ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచన
- ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్







## ఆ బస్సులకు సకాలంలో కిరాయి చెల్లిస్తారా?

- ▸▸ ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం
- ▸▸ మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలి
- ▸▸ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

## మొదటిపేజీ తరువాయి

## అఖిలపక్ష ఎంపీల సమావేశంలో కీలక అంశాలపై చర్చ




రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజాభవన్ లో అఖిలపక్ష ఎంపీల సమావేశంలో భట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా 28 అంశాలపై చర్చ జరిగినట్లు భట్టి తెలిపారు.'కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హామీలపై చర్చించాం. రాష్ట్రానికి రావాల్సిన అంశాలను కేంద్రం నెరవేర్చాలని కోరుతూ ప్రతిపాదనలు ఇప్పటికే ఇచ్చాం మళ్ళీ ఇస్తాం.కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ అంశాలపై చర్చించాం. కేంద్రమంత్రులను కూడా ఆహ్వానించాం.. సమావేశానికి రావాలని బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలను ప్రత్యేకంగా ఆహ్వానించినా రాలేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉంది. విభజన చట్టం నుండి రావాల్సిన రాష్ట్ర హక్కుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చాం. రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం నుండి ఎంపీల అందరికీ వివరాలు పంపిస్తాం.బీఆర్ఎస్ ఆనాడు చేయాల్సిన ప్రయత్నం సరిగా చేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక కొంచెం ఒత్తిడి పెంచాం. పార్లమెంట్ లో కేంద్రం మీద ఒత్తిడి చేయాలని మ ప్రయత్నం. కేంద్రం నుండి రావాల్సిన నిధులు..ప్రాజెక్టులు అందాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని పార్టీల ఎంపీలు కలిసి రావాలి. ఇంకో సమావేశం ఏర్పాటు చేసి మళ్ళీ చెప్తం. ముందే సమాచారం ఇస్తాం. అప్పుడైనా బీజేపీ , బీఆర్ఎస్ వాళు ్ళ కలిసి వస్తారు. కేంద్రం కి ఇచ్చిన లేఖలు..సమాచారం బుక్ లెట్ గా రూపొందించాం' అని భట్టి పేర్కొన్నారు.

**నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం**

తెలంగాణ ప్రభుతవం ఏర్పాటు చేసిన అఖిలపక్ష ఎంపీల సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్నారు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ. కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహారించడం లేదు. నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు' అని ఓవైసీ అన్నారు.

## అదానీ, అంబానీలతో మహిళలు పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతుం



పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులను ఆయన ప్రారంభించారు. మొత్తం రూ.550 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఇవాళ యూనివర్సిటీకి వచ్చిన ముఖ్యమంత్రి ప్రధాన భవంతిలోని దర్బార్‌హాల్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.అంతర్జాతీయ వర్సిటీలతో పోటీ పడాలి : ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ వర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ వర్సిటీలతో పోటీపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం వస్తే నిరూపించుకుంటున్నారని, వారిని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు రాణించాలంటే వారు ముందు వారు చదువు కోవాలని ముఖ్యమంత్రి సూచించారు."మహిళల అభివృద్ధి కోసమే స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 ఎలక్ట్రిక్ బస్సులు కొని ఆర్టీసీకి ఇస్తున్నాం. ప్రభుత్వానికి సోలార్ విద్యుత్ సరఫరా చేసే విధంగా మహిళా సంఘాలతో ఒప్పందాలు చేసుకున్నాం, అదానీ, అంబానీలతో మహిళలు పోటీ పడే విధంగా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి పెరేడ్ గ్రౌండ్?లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లారు.

## తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు సర్వం సిద్ధంద



శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి – రేపటి నుంచి 13వ తేదీవరకు తిరుమలలో జరగనున్న తెప్పోత్సవాలు – ఈ సందర్భంగా అర్జిత సేవలు రద్దు చేసిన అధికారులు తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు టీటీడీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్చి 9వ తేదీ రాత్రి 7 గంటలకు సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభంకానున్నాయి. మార్చి 13వ తేదీ వరకు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో శు ద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే ఈ తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. శ్రీవారి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్ప చుట్టూ నీటి జల్లులు (షవర్) పడేవిధంగా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సంప్రదాయ పుష్పాలతో పాటు కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు.ప్రాచీన కాలం నుంచి తెప్పోత్సవాలు : కలియుగ వైకుంఠం తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుంచి జరుగుతున్నాయి. సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో నీరాళి మండపాన్ని నిర్మించి తెప్పోత్సవాలకు నిర్వహించడానికి అనువుగా ఉండేవిధంగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన పదకవితా పితామహుడు అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ సాలకట్ల తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి.ఇవీ కార్యక్రమాల వివరాలు : తొలిరోజు సాయంత్రం సీత, లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి, 2వ రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధులలో ప్రదక్షిణగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై 3వ రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.ఆర్జిత సేవలు రద్దు : తెప్పోత్సవాల కారణంగా మార్చి 9, 10వ తేదీల్లో సహస్రదీపాలంకారణ సేవ, మార్చి 11, 12, 13 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారణసేవను టీటీడీ అధికారులు రద్దు చేశారు.

# ఈ ప్రపంచంలో అత్యంత సంపన్నుడను నేనే

మొదటిపేజీ తరువాయి

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, మహిళా దినోత్సవం రోజు గుజరాత్ సఫల్, గుజరాత్ మిత్రా పథకాలను ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. అనేక పథకాల సొమ్మును నేరుగా బ్యాంక్ అకౌంట్లలోకే బదిలీ చేస్తున్నామన్నారు. "ఈరోజు నారీలోకానికి అంకితమైన రోజు. మహిళల నుంచి స్ఫూర్తి పొందాల్సిన రోజు. వారి నుంచి ఎంతోకొంత నేర్చుకోవాల్సిన రోజు. ఈరోజు నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడనని గర్వంగా చెప్పుకుంటున్నాను. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్లు నిరంతరం ఆశీస్సులు అందజేస్తున్నారు. నాకంటే సంపన్నుడు ఈ ప్రపంచంలోనే లేరు" అని మహిళల హర్షధ్వానాల మధ్య మోదీ చెప్పారు. ఐదుగురు లఖ్‌పత్ దీదీలను లఖ్‌పతి దీదీ సర్టిఫికెట్లను మోదీ ప్రదానం చేశారు.

**జీ–సఫల్, జీ–మిత్రా**

ప్రధానమంత్రి ఈ సందర్భంగా జి–సఫల్ (జీవనోపాధిని పెంచే అంత్యోదయ కుటుంబాల కోసం గుజరాత్ పథకం), జి–మిత్ర పథకాలను ప్రారంభించారు. జి–మిత్ర పథకం కింద గ్రామీణ జీవనోపాధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పని చేస్తున్న స్టార్టప్‌లకు ఆర్థక సాయం అందిస్తారు. జీ–సఫల్ పథకం కింద అంత్యోదయ కుటుంబాలకు చెందిన ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఆర్థిక సాయం,



వ్యవస్థాపక శిక్షణ అందిస్తారు.

# ఆఖరి 50 మీటర్లు యమ డేంజర్

మొదటిపేజీ తరువాయి



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 14 కిలోమీటర్లలో చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఆటంకాలు ఎదురవుతున్నాయని, అక్కడ తవ్వకాలు చేపడితే రెస్క్యూ బృందాలకు సైతం ప్రమాదం పొంచి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వారికి ప్రమాదం పొంచి ఉన్నందున రోబోల సాయం తీసుకుంటామని స్పష్టం చేశారు. సొరంగంలో చిక్కుకున్న 8 మంది ఆచూకీ కనిపెట్టేందుకు కొనసాగుతున్న చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, దేశంలోనే సొరంగాల్లో ఈ తరహా క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదని అన్నారు. అందుకే దేశవ్యాప్తంగా సొరంగాల నిర్మాణాలు, సహాయ చర్యల్లో పాల్గొన్న నిపుణుల సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో 13.950 కిలోమీటర్ల వరకూ సహాయక బృందాలు వెళ్లగలుగుతున్నాయని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టడం ప్రమాదకరంగా మారిందని చెప్పారు. అందుకే అక్కడ సహాయ చర్యలు చేపట్టేందుకు రేపటి నుంచి రోబోలను వినియోగించనున్నట్లు చెప్పారు.

**కార్మిక కుటుంబాలకు అండగా :** కేరళ నుంచి వచ్చిన జాగిలాలతో అన్వేషిస్తే సొరంగంలో ఒకే చోట ముగ్గురు ఉన్నట్లుగా కొన్ని ప్రాంతాలు గుర్తించామని తెలిపారు. ప్రమాదంలో చిక్కుకుని ఆచూకీ తెలియకుండా పోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. డీవాటరింగ్, డీసిల్టింగ్ కొనసాగుతుందని వివరించారు. 11వ తేదీన సమీక్ష అనంతరం మరో ప్రకటన విడుదల చేస్తామన్నారు.ఈ క్రమంలో రెండు మూడు రోజులుగా జరుగుతున్న సహాయక చర్యల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ వద్ద ఏర్పాటు చేసిన టీబీఎం నమూనాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ప్రమాద సమయంలో 8 మంది ఎక్కడ చిక్కుకుని ఉంటారని వారిని వెలికి తీయడం ఎలా అన్న అంశంపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.కార్మికులను బయటకు తీసుకొచ్చే ప్రణాళికను కల్నల్ పరీక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు.

# మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు.

**ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు..**

'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు అని హరీశ్‌రావు విమర్శించారు.

**ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం..**

ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది. బతుకమ్మ చీరెలు బంద్ అయినయి. ఆరోగ్య లక్ష్మి బంద్ అయ్యింది. ఆరోగ్య మహిళ బంద్ అయ్యింది. పించన్ల పెంపు బంద్ అయ్యింది. కడుపు కోతలు మల్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది.

# ఆ బస్సులకు సకాలంలో కిరాయి చెల్లిస్తారా?

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు.మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు



ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు.ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు.'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం. మహిళలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి. ఇళ్లలో మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా అన్నది ఆలోచించాలి. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారు. అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది.

# 24 గంటల్లో భారీగా పెరిగిన ముఖేష్ అంబానీ ఆదాయం


మొదటిపేజీ తరువాయి

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ అదృష్టం 24 గంటల్లో మారిపోయింది. ఈ 24 గంటల్లోనే ముఖేష్ అంబానీ ఆదాయాల పరంగా చాల మంది పెద్ద పేర్లను కూడా అధిగమించాడు, వారిలో ప్రపంచంలోని అత్యంత ధనవంతుడు ఎలోన్ మస్క్ కూడా ఉన్నారు.అంతేకాదు ప్రపంచంలోని టాప్ 10 ధనవంతులలో 7 మంది నష్టాలను చవిచూశారు. నిన్న శుక్రవారం రోజున రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా పెరిగాయి. దింతో అంబానీ మొత్తం విలువ కూడా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ముఖేష్ అంబానీ నికర విలువ 24 గంటల్లో 2.92 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 వేల కోట్లు) పెరిగింది. మరోవైపు ఈ 24 గంటల్లో ఎలోన్ మస్క్ 558 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 5 వేల కోట్లు) నష్టాపోయారు.

**లారీ ఎల్లిసన్ కంటే ముకేశ్ అంబానీ ముందు**

అంబానీ కంటే ముందు ఎవరు: గడిచిన 24 గంటల ఆదాయంలో అమెరికన్ పెట్టుబడిదారుడు లారీ ఎల్లిసన్ ముకేశ్ అంబానీ కంటే ముందున్నాడు. ఎల్లిసన్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఒరాకిల్‌కు ఛైర్మన్ అండ్ కూడా. ఎల్లిసన్ 24 గంటల్లో 3.29 బిలియన్లు సంపాదించారు. ఆదాయాల పరంగా ఎల్లిసన్ తర్వాత ముఖేష్ అంబానీ తరువాత స్థానంలో ఉన్నారు. అంబానీ తర్వాత మూడవ స్థానంలో డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు అండ్ ఛైర్మన్ మైఖేల్ డెల్ ఉన్నారు. డెల్ మొత్తం విలువ 24 గంటల్లో 2.53 బిలియన్లు పెరిగింది.

**ప్రముఖ దిగ్గజాలకు నష్టం :**



ఈ 24 గంటల్లో చాలా మంది పెద్ద కంపెనీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఇందులో ఎలోన్ మస్క్ మాత్రమే కాకుండా మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, బెర్నార్డ్ ఆర్నాల్ట్, బిల్ గేట్స్, వారెన్ బఫెట్ మొదలైన వారు కూడా ఉన్నారు. ప్రపంచంలోని టాప్ 10 ధనవంతుల లిస్టులో వీరి పేర్లు ఉన్నాయి. ప్రపంచంలోని టాప్ 10 ధనవంతులలో లారీ ఎల్లిసన్, లారీ పేజ్, సెర్గీ బ్రిన్ సంపద మాత్రమే ఈ 24 గంటల్లో పెరిగింది.

**ముకేశ్ అంబానీ నికర విలువ**

ముఖేష్ అంబానీ నికర విలువ 88.1 బిలియన్లు. ఈ నికర విలువతో అతను ప్రపంచంలోని 17వ ధనవంతుడిగా ఉన్నారు. ముఖేష్ అంబానీ భారతదేశంలోనే కాదు ఆసియాలోనే అత్యంత ధనవంతుడు కూడా. భారతదేశంలోని రెండవ అత్యంత ధనవంతుల లిస్టులో గౌతమ్ అదానీ పేరు ఉండగా, అదానీ నికర విలువ 68.9 బిలియన్లు. అతను ప్రపంచంలోనే 21వ ధనవంతుడు. అలాగే, ముఖేష్ అంబానీ తర్వాత అదానీ ఆసియాలోని అత్యంత ధనవంతుల లిస్టులో రెండవ స్థానంలో ఉన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 09 - 03 - 2025

# మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు,అత్యాచారాలకు వ్యతిరేకంగా, మహిళ సమానత్వ సాధనకై ఉద్యమించాలి

**సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**

**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు ,హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని ఈరోజు అంత అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం ,



వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారని తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయాన్ని ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపై నా దాడులు మాత్రం ఆగడం లేదని మహిళలు స్వేచ్ఛను కోరుకుంటే నిర్భయంగా ఎందుకు తిరగడం లేదని అన్నారు, ఆనాడు మనువాదము స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు. స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో ఒక 2023 -2024 సంవత్సరంలో నాలుగు లక్షల 70 వేల కేసులు నమోద అయ్యాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ,సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,నాయకులు బి లక్ష్మి,గణిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత జెట్టి విజయ లక్ష్మి, ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కుంటపల్లి గ్రామ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం విజయవంతంగా సాగింది

**తెలంగాణా సేన న్యూస్ వరంగల్ :** పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారీ ఆదేశాలతో పరకాల అధికార ప్రతినిధి జనగం రమేష్ మండల అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ మార్కెట్ డైరెక్ట్ రు అచ్చ నాగరాజ్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది సమావేశం యొక్క ఎజెండా

1.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేసిన తీరుపై విపక్షాలు చేస్తున్న దృశప్రచారాన్ని తిప్పికొట్టింది చేపట్టి కార్యక్రమాలు పై చర్చ జరిగింది.

2. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానంపై చర్చ

3. గత 15 నెల కాలములో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆర్ గ్యారంటీ అమలు తీరు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకపోవడంపై చర్చ,

4. టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ ల అమలులో వారి పాలనలో విఫలమైన తీరుపై చర్చ

5. గ్రామ వార్డులలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చ



6. కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయుటకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు చూడకు చేపట్టా ల్సిన కార్యక్రమాలపై చర్చ ఎన్నో సమస్యలపై చర్చించటం జరిగింది గ్రామ సమస్యలు కూడా ఎన్నో సమస్యలు గ్రామ పెద్ద మనుషులు వారి దృష్టికి పేపర్ పై రాయించి ఇచ్చినారు మండల నాయకులు కుంటపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచులు గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులకు యూత్ పాల్గొన్నారు.

# చైతన్యయూతమైన పోరాటాలతో మహిళా హక్కులకు రక్షణ



**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన మార్చి :** సమాజంలో మహిళలపై జరుగుతున్న హింస వేధింపులకు వ్యతిరేకంగా మహిళలు చైతన్యతమైన, ఐక్య పోరాటాలతో హక్కుల రక్షణ జరుగుతుందని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం మహబూబాబాద్ జిల్లా నిర్మాణ జనరల్ బాడీ నేడు జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అరుణ మాట్లాడుతూ సమాజంలో, ఇంట్లో ఒకేసారి రెండు రకాల పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నేటి మహిళలు ఎదుర్కొంటున్నారని అన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం తోనే మహిళా సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అందుకు మహిళలు వర్గ పోరాటాలలో తమ వంతు పాత్రను పోషించాలని అరుణ పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం అనంతరం 13 మందితో ప్రగతిశీల మహిళా సంఘం మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా కల్తీ ఎర్రక్క ఉపాధ్యక్షురాలుగా తుపాకుల పద్మ ప్రధాన కార్యదర్శిగా ముయ్యబోయిన భద్రక్క, సహాయ కార్యదర్శిగా వేముల వెంకటమ్మ కోశాధికారిగా పూనం రామక్క కార్యవర్గ సభ్యులుగా పల్ల సోమక్క గుంట అరుణ గుగులోతు కాంతమ్మ ఏర్పుల సుగుణ, బంగ్లా నీలమ్మ మిరియాల సుహిత తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**తీర్మానాలు**

1)మహిళలపై జరుగుతున్న హింస వేధింపులు అరికట్టాలి.

2)రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తానన్న నెలకు రెండున్నర వేల స్కీములు అమలు చేయాలి.

3)మహాలక్ష్మి పథకానికి బస్సుల సంఖ్యను పెంచాలి.

4)మహిళలను కించపరుస్తూ సినిమాలు టీవీలు సీరియల్స్ లో వస్తున్న దృశ్యాలను మాటలను సెన్సార్ చేయాలి.

5)ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో 50% రిజర్వేషన్లు అమలు చేయాలి.

6)అమెరికన్ సామ్రాజ్యవాదం భారత్ తదితర దేశాలపై వాణిజ్య ఆంక్షలు రద్దు చేయాలి.

7)హైదరాబాదులో అందాల పోటీల నిర్వహణ ఆలోచనలు విరమించుకోవాలి.

8)వ్యవసాయ కూలీలకు 12000 జీవన భృతిని వెంటనే అమలు చేయాలి.

9)రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తేవాలి.

10)గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి.. ఇంకా తదితర తీర్మానాలను ఆమోదించడం జరిగింది.

# ఉద్యమంలో మహిళలు భాగస్వాములు కావాలి

**మహిళా దినోత్సవ సభలో మాట్లాడిన కోదూరి చంద్రయ్య**

**మంచిర్యాల, తెలంగాణ సేన న్యూస్ :** బీ సీ ఉద్యమం రాష్ట్రంలో జోరుగా నడుస్తున్నది. ఈ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని బీ సీ కులాల మహిళలందరూ మద్దతు పలకాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జన్నారం మండల కేంద్రములోని %ూా=ా% కళాశాలలో నిర్వహించిన సమావేశంలో బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకుడు కోదూరి చంద్రయ్య గారు కోరినారు. మహిళా సోదరీమణులు వంటింటికే పరిమితం కాకుండా కుటుంబ పరిస్థితి సామాజిక పరిస్థితి ఆర్థిక పరిస్థితిని అంచనా వేస్తూ అనుగుణంగా మన జీవిత విధానాన్ని మార్చుకోవాలనీ. కుటుంబ పరిస్థితిలో మన పిల్లల విద్యా, ఉద్యోగాలలో మన బీసీ కులాల వారిమి ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలనీ, విద్యా, ఉద్యోగాలలో మన బీసీ జనాభాకు తగినట్లు 50 శాతం రిజర్వేషన్లు లేక స్వాతంత్ర్యం వచ్చిన




78 ఏళ్ల నుండి ఇబ్బందులు పడుతున్నామనీ, రాజకీయంగా ఎం పీ, ఎం ఎల్ ఏ, ఎం ఎల్ సీ పదవులు లభించక రాజకీయ సాంఘిక ఆర్థిక అసమానతలతో కునారిల్లుతున్నామనీ, ఈ ఇబ్బందులు దూరం కావాలంటే మన బీసీ కులాల వారిమి ఐక్యంగా ఒక్కటై పోరాడవలసిన అవసరం ఉన్నదని కోదూరి చంద్రయ్య గారు అన్నారు.ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ముత్యం సతీష్ అధ్యక్షత వహించారు. డ్వాక్రా గ్రూపు లీడర్లు మహిళా నాయకురాల్లు శ్రీమతి నీలాదేవి గారు ప్రత్యేకంగా మంచిర్యాల నుండి వచ్చి ప్రసంగించారు. రేణుకా భాస్కర్ గౌడ్ గారు, శ్రీమతి చిలివేరు గంగా మణి నర్సయ్య గారు, శ్రీమతి తోకల సరోజా సురేష్ గార్లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో జన్నారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీ శ్రీరాముల కొండయ్య గారు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అడ్డగూరి భూమన్న గారు బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నర్సింహులు గారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్ గారు మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ కార్మిక విభాగం సీనియర్ నాయకుడు గోపి సత్యనారాయణ గారు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సిటిమల్ల భరత్ కుమార్ గారు జన్నారం మండల కాంగ్రెస్ ఎస్ సి విభాగం అధ్యక్షుడు మామిడిపెల్లి ఇందయ్య గారు.మామిడి విజయ్ గారు గుడ్ల రాజన్న గారు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట పోలీస్ కానిస్టేబుళ్ల బెదిరింపు వసూల్

**యువకులను బెదిరించి 3000 వసూల్ చేసిన ఇద్దరు కానిస్టేబుల్స్**

**తెలంగాణ సేనా న్యూస్ వరంగల్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్రాల నుండి కొత్తపెల్లి బై పాస్ రోడ్డులో మద్యం సేవిస్తున్నా ఇద్దరు యువకులను వర్ధన్నపేట పోలీసు స్టేషన్ కి చెందిన కానిస్టేబుళ్లు ఇద్దరు స్పెషల్ డ్యూటీలో భాగంగా వారిని పట్టుకొని కోర్టుకు రాయలా లేక చెరో 1500 ఇస్తారా అని బెదిరించారు...భయపడ్డ యువకులు చేసేదేమీ లేక చెరో 1500 ఫోన్ పే ద్వారా వారికి సమర్పించుకున్నారు...ఐతే తెలివిగల్ల కానిస్టేబుళ్లు ఎక్కడ తమ నంబర్లకు %తీుఅయిఖీఱశీఅ% చేస్తే దొరుకుతాం అనే భయంతో తెలిసిన వారి నెంబర్ కి ఫోన్ పే చేయించుకున్నారు...దానికి సంబంధించిన ఆధారాలు బాధ్యుల దగ్గర ఉన్నాయి.తప్పు చేస్తే మందలించి వదిలేయాలి లేదా కోర్టుకు రాయాలి గాని బెదిరించి డబ్బులు వసూల్ చేయడం అవినీతి కిందికి వస్తుంది.ఈ అంశంపై వర్ధన్నపేట ఏ సీ పీ ,సి ఐ శ్రీనివాస్ విచారణ జరిపి సదరు కానిస్టేబుళ్ల పై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

## చిన్నారి హన్వికను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ఖానాపురం మండలం నాజీ తండా కాంగ్రెస్ యువ నాయకుడు నునావత్ మోహన్ నాయక్ వారి కుమార్తె నునావత్ హన్విక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గం రాష్ట్ర నియోజకవర్గం జిల్లా మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలువేరు సత్యనారాయణకు నివాళులర్పించిన

**టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పట్టణానికి 15వ వార్డుకు చెందిన క్రీ!!శే!! చిలువేరు సత్యనారాయణ అనారోగ్యం తో మరణించగా వారి మృతి దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన %ుూజజ% సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణం అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి,ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పేరం రాంబాబు నర్సంపేట పట్టణ కార్యదర్శి చిప్ప నాగ, లక్కాసు రమేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, గిరి గాని రమేష్, గండు గిరి, వేద ప్రకాష్, నితిన్, దాసు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## చేబర్తిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామ కార్యదర్శి సిద్దేశ్వర్, గ్రామ పంచాయతీ మాజీ పాలక వర్గం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, సఫాయి కార్మికులకు, చిరు సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళా శక్తి మహోన్నతమైనదని అందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిద్దేశ్వర్, తాజా మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు జాలని యాదగిరి,చిన్ని కృష్ణ,నాయకులు జయరాం, తోట బాలకృష్ణ,టప్ప రాజు,చంద్రం,అనిల్,రాంబాబు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**శాలిగౌరారం, తెలంగాణ సేన :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళలు శాలువలతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పీఏసీ ఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు.విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారు.మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంచుతూ, స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ ,యూత్ జిల్లా ఉపాధ్యక్షులు వల్లకొండ పరమేష్ ,యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కుతాటి సోమయ్య, సత్తయ్య మండల కాంగ్రెస్ నాయకులు తోటకూరి పరశురాం,అన్నెబోయిన అనిల్ ,బందెలా శ్రీను, సురేష్, మోషు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు 1983 - 84 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో మహిళా మణులకు శాలువాలతో సత్కరించి ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ మహిళ విద్యార్థినిలు వంటేరు ఉమా, నాగలక్ష్మి, బాలలక్ష్మి, నేతి పద్మ, దొంతుల లక్ష్మి, తేరాల పద్మ, భ్రమరాంబ ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మమ్మల్ని సన్మానించినందుకు సంతోషంగా ఉందని, స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ, అందరం కలిసి ఉంటూ, వివిధ ప్రత్యేక సందర్భాల్లో కలుస్తూ, మేమంతా సంతోషంగా ఉంటున్నామని, అందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరం కలవడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జగ్గయ్యగారి శ్రీనివాస్, గుంటుకు యాదగిరి, ఎన్సీ శ్రీనివాస్, గందె రమేష్, దొంతుల యాదగిరి, భాగయ్య, అంబాదాస్, రవీందర్, రాజేశ్వర్ రెడ్డి, వంటేరు గోపాల్ రెడ్డి, తేరాల బాలేందర్ పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా ఏర్పుల కామేశ్వర్




**నల్గొండ, తెలంగాణ సేన :** నల్లగొండ పట్టణంలో జరిగిన మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ సమావేశంలో మాదిగ అడ్వకేట్ అసోసియషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా ఏర్పుల కామేశ్వర్ ను ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ బిక్షపతి, ఉపాధ్యక్షులు పోలే విష్ణు కార్యవర్గ సభ్యులు పి. నాగయ్య టి.కొమురయ్య పాల్గొన్నారు, నల్లగొండ మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులు మంద నగేష్ బర్రె సైదులు బరిగల నగేష్ , కట్టెల శివకుమార్ ,మామిడి వెంకటయ్య దున్న లింగస్వామి తదితరులు పాల్గొన్నారు .నా యొక్క నియామకానికి కృషిచేసిన మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొమ్ము ప్రవీణ్ కి నల్గొండ మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలి**

**కొత్తగూడ ఎస్. ఐ.కుశ కుమార్**



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్ అన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పురస్కరించుకొని కొత్తగూడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ షన్ను ను కొత్తగూడ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సన్మానించారు.. ఈ సందర్భంగా కొత్తగూడా ఎస్సై కుశ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలన్నారు. ఆధిపత్యం, అణచివేతలు, ఆకలి, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు, అసమానతలు, సామాజిక, లింగ వివక్షత లేని నూతన సమాజ నిర్మాణం కావాలని చెప్పారు. సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షించారు.మనకు జన్మనిచ్చిన తల్లులకు, మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన చదువు మూలమైన తల్లి సావిత్రి బాయి పూలే, సేవకు నిలువెత్తు చిహ్నామైన మదర్ థెరిస్సా, పోరాటానికి ప్రతిరూపమైన చాకలి ఐల్లవ్వ, సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి ఇంకా వివిధ రంగాల్లో రాణించిన, రాణిస్తున్న, ప్రజా పోరాటాల్లో భాగమై శ్రమిస్తున్న ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికీ సెల్యూట్ చేస్తున్నాం. సమానత్వం కోసం సాగిన సమరమే ఈదినోత్సవం కాబట్టి ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొడకండ్లలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోడకండ్ల గ్రామంలో శనివారం అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకోవడం జరిగింది నూతన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అరిగే ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి ముంద్రాతి వంశీ, గౌరవ అధ్యక్షులు కోడిశాల ప్రశాంత్ ఈ సందర్భంగా, నాయకులు మాట్లాడుతూ మహనీయులు కలలుగన్న సమ సమాజ స్థాపన కోసం మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు. మహనీయుల ఆలోచనలను , ఆశలను బహుజన ప్రజలలోకి తీసుకెళ్తాం అని అన్నారు.అంబేద్కర్ సంఘం పార్టీలకు,కులాలకు, మతాలకు అతీతంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ అశోక్ , మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ ఎడ్ల భూమయ్య,ముంద్రాతి రాజు,కొడిత్యాల భాస్కర్,ఎడ్ల రవి,గజ్వేల్ శైలేష్,ముంద్రాతి కృష్ణ , కనకయ్య, నాగరాజు, రవికుమార్, ప్రవీణ్, గిరిబాబు, గణేష్, ముఖేష్, శివప్రసాద్, బాలచందర్, రవికుమార్, నరేష్ కుమార్, నర్సింలు, శేఖర్, కరుణాకర్, విలాస్ కుమార్, ప్రశాంత్, వంశీ, భాను కుమార్, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నోటరీ డేమ్ హైస్కూల్లో చిన్నారులతో మహిళా దినోత్సవ ఘనంగా జరిగింది



**తెలంగాణ సేనా న్యూస్ వరంగల్ :** సంగెం మండలం ,తీగరాజు పల్లి లో ఉన్నటువంటి నోటరీ డేమ్ స్కూల్స్ లో పాఠశాల విద్యార్థులు మహిళా దినోత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది ముఖ్యంగా యూకేజీ పిల్లలు మహిళల వేషధారణలతో టీచర్లని అలంకరించారు అదేవిధంగా దీనికి ముఖ్యఅతిథిగా నోటరీ డేమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ నితీశా మాట్లాడుతూ ప్రపంచంలో అతి బలమైనది అతి ఓపిక గలది మహిళ స్త్రీ లేనిదే జీవనమనగడలేదు స్త్రీ ఇంటికి దీపం అని గొప్పగా మాట్లాడడం జరిగింది,మరియు కరస్పండేటు సిస్టర్ జ్యోతిక మరియు సిస్టర్ ఆదిరా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరై పిల్లలు చేసినటువంటి మహిళా దినోత్సవ నాటకాన్ని చాలా అద్భుతంగా తిలకించారు సో దీనికి ప్రిన్సిపాల్ యూకేజీ పిల్లలను మరియు క్లాస్ టీచర్ల రాజ్ టీచర్లు టీచర్ సబీరా టీచర్ లక్ష్మి టీచర్స్ శ్రీవాణి లను కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ అభినందించారు.

## డిగ్రీ కళాశాల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ములుగు జిల్లా ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ములుగు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్ సింధూర (గైనకాలజిస్ట్ ఆరాధ్య హాస్పిటల్ ఎటునాగారం) అతిధులుగా ప్రభాకర్, గౌతమి (అడ్మినిస్ట్రేటర్ అండ్ మేనేజ్మెంట్ ఆఫీసర్ ఆరాధ్య హాస్పిటల్ ఏటూరునాగారం నుండి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కే రాధిక మాట్లాడుతూ విద్యార్థులు అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఎదుర్కొంటునారు, దాని ఆరోగ్య సమస్యల పట్ల వారికి అవగాహన ఉండాలిని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు .అనంతరం డాక్టర్ ఎస్ సింధుర మాట్లాడుతూ విద్యార్థులకి ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఒకవేళ వారికి ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే దానిని ఎలా అధిగమించాలో కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. .అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు కూడా విద్యార్థులను ఉద్దేశించి వారి యొక్క అమూల్యమైన సూచనలను ,సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మహిళా పోలీస్ లకు సన్మానం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**



**ములుగు జిల్లా ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏటూరు నాగారం స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటువంటి కానిస్టేబుల్ నాగలక్ష్మి, కృష్ణవేణి లకు ఏటూరునాగారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వారికి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖజా పాషా మాట్లాడుతూ మహిళలు నవభారత నిర్మాణంలో ముందుండాలని, ఆకాశంలో సగమై పురుషులతో సమానంగా ప్రభుత్వ ఉద్యోగులలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లలో, ఈవెంట్స్ లలో రాణించి ఉద్యోగాలు సాధించి, పురుషులతో పాటు 24 గంటలు అన్ని రంగాలలో సమానంగా విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళ సోదరి మనులు అభినందనీయులని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, పండగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా పురస్కారం అందుకున్న ఉప్పల ప్రమీల



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ టి పి టి ఎఫ్ కార్యాలయంలో శనివారం రాయారావు విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు మహిళలకు అంతర్జాతీయ మహిళా మహిళా పురస్కారాలు 2025 సంవత్సరానికి గాను అందజేశారు అందులో భాగంగా ప్రముఖ ఆర్యవైశ్య నాయకుడు ఉప్పల కృష్ణమూర్తి సతీమణి ఉప్పల ప్రమీలకు ఘన సన్మానం చేసి అంతర్జాతీయ మహిళా పురస్కారం అందజేశారు ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఉప్పల ప్రమీల భగవద్గీత శ్లోకాలు కంటస్థంగా చదివి పలువురి మన్నన పొందుతూ భక్తి మార్గంలో పయనిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ప్రమీల కు అంతర్జాతీయ మహిళ పురస్కారం అందజేయడం జరిగిందని అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు 1983 - 84 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో మహిళా మణులకు శాలువాలతో సత్కరించి ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ మహిళ విద్యార్థినిలు వంటేరు ఉమా, నాగలక్ష్మి, బాలలక్ష్మి, నేతి పద్మ, దొంతుల లక్ష్మి, తేరాల పద్మ, భ్రమరాంబ ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మమ్మల్ని సన్మానించినందుకు సంతోషంగా ఉందని, స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ, అందరం కలిసి ఉంటూ, వివిధ ప్రత్యేక సందర్భాల్లో కలుస్తూ, మేమంతా సంతోషంగా ఉంటున్నామని, అందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరం కలవడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జగ్గయ్యగారి శ్రీనివాస్, గుంటుకు యాదగిరి, ఎన్నీ శ్రీనివాస్, గందె రమేష్, దొంతుల యాదగిరి, భాగయ్య, అంబాదాస్, రవీందర్, రాజేశ్వర్ రెడ్డి, వంటేరు గోపాల్ రెడ్డి, తేరాల బాలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**శాలిగౌరారం,తెలంగాణ సేన :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళలు శాలువలతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు.విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారు.మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంచుతూ, స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ ,యూత్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ ,యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కుతాటి సోమయ్య, సత్తయ్య ,ండల కాంగ్రెస్ నాయకులు తోటకూరి పరశురాం,అన్నెబొయిన అనిల్ ,బందెలా శ్రీను, సురేష్, మోష, తదితరులు పాల్గొన్నారు.



## ఏర్పుల గాలయ్యని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి, నారాయణపురం మండలం, అల్లందేవిచెర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల గాలయ్య అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరుపున పరామర్శించి, 5000 రూపాయలను ఆర్థిక సహకారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యకులు భాత్క శేఖర్ యాదవ్, ఏనుగు వేంకట్ రెడ్డి, ఐఎన్టీసియు మండల ఉపాధ్యకులు గుండు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో, నలంద డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు విజయరాణి మాట్లాడుతూ మహిళలు ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి వంటి ధైర్య సాహసాలను కలిగి ఉండి, నేడు సమాజంలోని మహిళలపై జరుగుతున్న హింసను ఎదుర్కొవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యపకురాలు లక్ష్మీ,మాధవి,ప్రియాంక, శ్రీదేవి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, కొతులపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఐదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గా వి రిషిక ,డీఈఓ కె వైష్ణవి ,ఎంఈఓ ఓ వరలక్ష్మి పిటిగా జి కుశాల్, ఉపాధ్యాయులుగా సాత్విక్, గౌతమి, గాయత్రి, రిషికేశవ్ ,తేజస్వి, భవ్య శ్రీ లు పాత్ర పోషించారు. వీరందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావు గారు, ఉపాధ్యాయులు ఉపేందర్ గారు అభినందించారు.

## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఘనంగా మహిళాదినోత్సవం

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** మహిళా దినోత్సవం సందర్భంగా మూడువందలకు పైగా మల్కాజిగిరి సర్కిల్ జి. ఎచ్. ఎం. సి కార్మికులను ఘనంగా సత్కరించి, ప్రశంశా పత్రాలను అందించి అనంతరం కేక్ కట్ చేయించాము. ఎండాకాలాన్నీ దృష్టిలో పెట్టుకొని చల్లటి మజ్జిగను, బిస్కెట్స్ ను అందిచాము. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సర్కిల్ ఉపవైద్యాధికారిణి మంజులత, సానిటరీ సుప్రవైజర్ శ్రీనివాస్, సభ్యులు విద్యాసాగర్, అఖిల్, మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## మిలియన్ మార్చ్‌డేను జయప్రదం చేద్దాం

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ**



**సోమాజిగూడ ప్రెస్ క్లబ్, హైదరాబాద్, తెలంగాణ సేన :** గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయాలని టి యు జేఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రం ను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ ప్రజా సంఘాలు, పార్టీల నాయకులతో కలసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ.. 2011 మార్చి 10 న సీమాంధ్ర దోపిడీ పాలన పై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తిన రోజని, తెలంగాణ ప్రజలు తెగించి తెగువతో పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ అకాంక్షలను, ఉద్యమకారుల గోడును మాజీ సీఎం కెసిఆర్ విస్మరించి తెలంగాణను విధ్వంసం చేశాడని మండి పడ్డారు. మిలియన్ మార్చ్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలోఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.30,000 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న మిలియన్ మార్చ్‌డేను గుర్తు చేసుకునేందుకు హైదరాబాదుకు తరలిరావాలని తెలిపారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తి దినం సందర్భంగా అమర జ్యోతి నుంచి గన్ పార్క్ వరకు ర్యాలీ ఉంటుందని, ఈ కార్యక్రమంలో మేధావులు వివిధ ప్రజా సంఘాలు పార్టీల నాయకులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు కంచర్ల భద్రి, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి, పత్తి పాటి లక్ష్మి కాంతం, చంద్రన్న ప్రసాద్, వి. యాదగిరి, డోలక్ యాదగిరి, స్వరూప, సుజ్జి,కె రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం అధికారిక సెలవు దినముగా ప్రకటించాలని : రెవ డా దాసరి గ్లోరి ఆనంద



**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 8 :** ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే ను పురస్కరించుకుని వై.యం.సి.ఎస్ సికింద్రాబాద్ లో గ్లోబల్ గ్లోరియస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాలు, 33 జిల్లాల క్రైస్తవ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవరెండ్ దాసరి గ్లోరియా ఆనంద్ గారు మాట్లాడు తూ ....ఇంటర్నేష నల్ ఉమెన్స్ డే ను అధికారికంగా ప్రకటించాలని "సెలవు దినము" గా ప్రకటించాలని అన్నారు . అనంతరం ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ కృపా స్వరూప రాణి, స్త్రీల చైతన్యం గురించి, వారి హక్కుల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో డిఎస్ ప్రేమ్ కుమారి, ఎడ్యుకేషన్ అకాడమీ, ఎంసీ గైడెన్స్ ఆఫీసర్ గురుకుల రెవరెండ్ డాక్టర్ దాసి రమాబాయి, గాంధీ, సువార్తమ్మ , ఆర్చ్ బిషప్ రెవరెండ్ డాక్టర్ టి పి విజయ్ కుమార్ ,ఎల్టి కల్నల్ డాక్టర్ అల్లాడి నతనేలు, రెవరెండ్ సిహెచ్ హెలెన్ సలోమి, ఎ సి టి సి ప్రొఫెసర్ రెవరెండ్ కె వి మల్లేష్ కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆంధ్ర క్రిస్టియన్ జియాలజీ కాలేజీ హైదరాబాద్ వారు తమ అభిప్రాయాలు తెలియజేశారు . అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రము 33 జిల్లాల నుండి కరీంనగర్ సిద్దిపేట అచ్చంపేట మరియు ఆంధ్ర రాష్ట్రం నుండి ఈస్ట్ గోదావరి వెస్ట్ గోదావరి నుండి మహిళలు పెద్ద ఎత్తున హాజర య్యారు.ఈ సందర్భంగా పలువురు మహిళలను శాలువాలు,పూలదండలతో మెమొంటోలతో సత్కరించారు.

## సికింద్రాబాద్ ఇంటర్ క్లబ్ టి20 టోర్నమెంటులో అద్భుతమైన విజయాన్ని సాధించిన డెక్కన్ క్లబ్




**సికింద్రాబాద్ తెలంగాణ సేన న్యూస్ 8 :** సికింద్రాబాద్ టి20 న్యూ క్లబ్ వర్సెస్ డెక్కన్ క్లబ్ మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూ క్లబ్ 20 ఓవర్లలో 228/4 పరుగుల లక్ష్యాన్ని డెక్కన్ క్లబ్ ముందు ఉంచింది రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ కు దిగిన డెక్కన్ క్లబ్ ఒత్తిడికి గురికాకుండా 18.3 ఓవర్లో 229/2 లక్ష్యాన్ని సులావాసంగా ఛేదించింది ఓపెనర్ సంకీర్త 48 బంతులో 109 పరుగులు చేయగా వన్ డౌన్ బ్యాట్స్మెన్ 50 బంతులో 95 పరుగులు చేశారు.కెప్టెన్ స్వరూప్ మాట్లాడుతూ ఇంత అద్భుత క్రీడా ప్రదర్శించిన డెక్కన్ క్లబ్ క్రికెట్ టీం ని అందరూ అభినందించాలని కోరారు , క్లబ్ సభ్యుల స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్తూ టీం సభ్యులు మెరుగైన ఆట ప్రదర్శన చేయాలని కోరారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది : ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్, తెలంగాణ సేనా న్యూస్ :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ లోని 2 వ వార్డు రసూల్‌పుర సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ కమ్యూనిటి హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శాంసన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.... మహిళా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ఏడాది పొడవునా మహిళల సంక్షేమం కోసం మహిళా సాధికారిత కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.ఇందిరమ్మ కాంటీన్లు, పెట్రోల్ పంపు లు, గ్యాస్ ఏజెన్సీలు, సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ లు, ఆర్టీసీ బస్సులను కూడా మహిళా సంఘాలకు ఇప్పించి మహిళలను వ్యాపార రంగంలో ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. కరోనా సమయంలో అంగన్ వాడీ, ఆశావర్కర్లు, ఆర్పీలు ధైర్యంతో ముందుకొచ్చి చేసిన సేవ మర్చిపోలేనిదని అన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకునేందుకు ముందుకు వస్తే తాను నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అత్యధిక నిధులు తీసుకువస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన మహిళ లకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిడిఓ డా. స్వప్న, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ సుధ, మహిళా మండలి అధ్యక్షురాలు యూసుబ్ భాను, డా. సుష్మ , శాంసన్ పద్మ, వనజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇస్లావత్ బిచ్చ నాయక్ వర్ధంతి

**బిచ్చ నాయక్ జ్ఞాపకార్థంగా వృద్ధులకు, వికలాంగులకు చేతి కర్రలు, వాకర్స్ బహుకరించిన కుమారుడు ఇస్లావత్ రోజా కోటి నాయక్**



**మహబూబాబాద్ మార్చ్ 08 (ఉదయ అక్షరం ప్రతినిధి) :** మహబూబాబాద్ రూరల్ మండలం బలరాం తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఇస్లావత్ బిచ్చ నాయక్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బలరాం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వయో వృద్ధులకు, వికలాంగులకు బిచ్చ నాయక్ జ్ఞాపకార్థంగా, తన కుమారుడు ఇస్లావత్ రోజా కోటి నాయక్ చేతి కర్రలు, వాకర్స్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్, ఆశా వర్కర్ శారద, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ మాజీ సర్పంచ్ కెలోతు చంద్రు, వీరన్న, హరిలాల్, రామ్ చంద్, బలరాం, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ నవ క్రాంతి పార్టీ జాతీయ కార్యదర్శిగా మంతూరి ఆంజనేయులు నియామకం

**జాతీయ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు**



**సిద్దిపేట, తెలంగాణ సేన :** నేషనల్ నవ క్రాంతి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కనకం శ్రీనివాస్ మాట్లాడుతూ. నేషనల్ నవ క్రాంతి పార్టీలోకి సిద్దిపేట జిల్లా సిరిసినగండ్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు. అంబేద్కర్ పూలే మహాజన సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు. తండ్రి మంతూరీ వేకంటయ్య నీ నేషనల్ నవ క్రాంతి పార్టీ జాతీయ కార్యదర్శిగా. నియమస్తూ నియామక పత్రం విడుదల చేయడం జరిగింది. పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను జాతీయ లేవల్ల ప్రతి రాష్ట్రం లోకి పల్లె పల్లెకు నేషనల్ నవ క్రాంతి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆశిస్తున్నా.

## బీసీలకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు విజ్ఞప్తి చేసిన బీసీ నేతలు

**కూనంనేని సానుకూలంగా స్పందించారని వెల్లడించిన బీసీ నేత లింగంగౌడ్**




**తెలంగాణ సేన :** ఎమ్మెల్సీగా సిపిఐ కి అవకాశం వస్తే బీసీలకే ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారిని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ 50 శాతానికి పైగా ఉన్న బీసీలను సిపిఐ గౌరవించి గౌరవప్రదంగా ఆ యొక్క ఎమ్మెల్సీ సీటును మొదటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బడుగు బలహీనవర్గాలకు చెందిన బీసీ బిడ్డకు ఇచ్చి సిపిఐ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని కోరారు. మొదటి నుంచి కమ్యూనిస్టు పార్టీలకు బీసీలే అండగా ఉన్నారని అన్నారు.దీనికి కూనంనేని గారు సానుకూలంగా స్పందించారని లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ సీనియర్ నాయకులు స్టాలిన్ పాల్గొన్నారు.



ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం INTUC కార్మిక శాఖ అధ్యక్షులుగా నియమితులైన నడికుడ శివ,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ,చేతుల మీదుగా నియమక పత్రం తీసుకోవడం జరిగినది, ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,నందిగామ నర్సింహ్మ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సెల్ కన్వీనర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బొక్క జంగారెడ్డి,మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ అధ్యక్షులు రాజు నాయక్,శశికాంత్ నాగిరెడ్డిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు రెడ్డి,నాగిరెడ్డిపల్లి గ్రామ ఉపాధ్యక్షులు,కొండూరి గణేష్,నారెడ్డిపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు,నడికుడ కార్తీక్,అమీర్‌పేట్ సోషల్ మీడియా అధ్యాక్షులు ఎర్ర నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బ్రాహ్మణ వైకుంఠధామం ప్రహరీ గోడకు నిధులు కేటాయించాలని ఎంపీ ధర్మపురికి వినతి



**తెలంగాణ సేన :** ఎడపల్లి మండల కేంద్రంలోని బ్రాహ్మణ వైకుంఠ ధామం కి ప్రహరీగోడ , రజక సంఘం కమ్యూనిటీహాల్ కోసం ఎంపీ నిధులు కేటాయించాలని కోరుతూ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) ఆధ్వర్యంలో శనివారం ఇందూర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అర్వింద్ వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ నాయకులు ప్యాట గంగాధర్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శ్రీపాద శర్మ, బంటు వైద్య,చిట్టెపు రాంగోపాల్ మరియు హన్మాండ్లు పాల్గొన్నారు.

# చికెన్ తిన్న తర్వాత ఇవి అసలే తినొద్దు!



**చాలామంది చికెన్ ను ఇష్టంగా తింటారు.** ఇక విపరీతంగా ఎప్పుడు పడితే అప్పుడు చికెన్ తినే వాళ్ళు కూడా ఉన్నారు అంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఆదివారం వచ్చిందంటే కోడి మాంసాన్ని ఒక పట్టు పట్టాల్సిందే అటువంటివారు చికెన్ తో పాటు తినకూడని కొన్ని ఆహారాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. చికెన్ తో ఇవి తీసుకోకండి

**చికెన్ లేదా నాన్ వెజ్ ఏదైనా తిన్న తర్వాత పొరపాటున కూడా పాలు తాగకూడదు.** పాలు చికెను కలిపి తీసుకుంటే శరీరంలో టాక్సిన్స్ ఏర్పడి మన జీర్ణ ప్రక్రియ దెబ్బతింటుంది. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం, అల్సర్లు, మలబద్ధకం, చర్మ సమస్యలు కడుపు సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. చికెన్ తో పెరుగు తింటున్నారా?

చాలామంది చికెన్ తో పాటు పెరుగును కలుపుకొని తింటూ ఉంటారు. పొరపాటున కూడా చికెన్ తో పెరుగు తినకూడదు . ఇలా చేసిన జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇక బిర్యానీలో కూడా పెరుగు కలుపుకుని తినేవారు చాలామంది ఉన్నారు. చికెన్ తో పాటు బిర్యానీలో పెరుగు కలుపుకుని తింటే ఆ తర్వాత జీర్ణం కాక ఇబ్బంది పడాల్సి వస్తుంది.

**పండ్ల రసాలు, కూల్ డ్రింక్స్ తాగుతున్నారా?**

చికెన్ తిన్న తర్వాత చాలామంది పండ్లరసాలను, కూల్ డ్రింక్స్ ను తాగుతారు. అయితే అది ఏమాత్రం మంచిది కాదు. చికెన్ తిన్న తర్వాత పండ్ల రసాలు తాగడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే చికెన్ తర్వాత పండ్ల రసాల జోలికి, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లకుండా ఉంటేనే మంచిది.

చికెన్ తిన్నాక ఆలు గడ్డలు తింటున్నారా ?

చాలామంది చికెన్ తిన్న తర్వాత తెలిసో తెలియకో బంగాళదుంపలను తింటే కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. **చికెన్ తిన్న తర్వాత ఆలుగడ్డలను పొరపాటున కూడా తినకూడదు.** బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. చికెన్ తిన్న తర్వాత బంగాళదుంప తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. చికెన్ తిన్నాక తేనే తీసుకుంటున్నారా?

**ఇక చికెన్ తిన్న తర్వాత తేనె తీసుకోవడం కూడా మంచిది కాదు** చికెన్ తిన్నాక తేనె తీసుకుంటే కూడా అది జీర్ణ వ్యవస్థను దెబ్బ తీస్తుంది. చికెన్ తో పాటు తేనె తీసుకోవటం ఏ మాత్రం మంచిది కాదు. చికెన్ తినేవాళ్ళు మరీ అతిగా చికెన్ తిన్నా డేంజర్.

ఈ కథనం వైద్య నిపుణుల సలహాలు, ఇంటర్నెట్ లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా రూపొందించబడినది. దీనిని ధ్రువీకరించలేదు.

# షుగర్ ఉన్న వాళ్లు వీటి జోలికి వెళ్లకపోతే బెటర్.. కాదంటే మాత్రం రిస్క్ లో పడినట్టే..!



**డైయాబెటిస్ అదే షుగర్ వ్యాధి అనేది ఇప్పుడు చాలా సాధారణమైన వ్యాధిగా మారింది.** ప్రస్తుతం దేశంలో ప్రతి పది మందిలో ఒకరిద్దరికి షుగర్ వ్యాధి ఉంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్యే అయినా కూడా దీన్ని చాలా తేలికగా తీసుకుంటున్నారు.

షుగర్ ఉన్న వారికి ఏం తిన్నా కూడా రక్తంలో చక్కెరను ఏర్పాటు చేస్తుంది. మధుమేహం రెండు రకాలుగా ఉంటాయి. టైప్ 1, టై 2.. షుగర్ లక్షణాలను బట్టి వారికి టెస్ట్ చేస్తే అది ఏ కేటగిరి అన్నది తెలుస్తుంది. ముఖ్యంగా షుగర్ ఉన్న వారికి ఎప్పుడూ యూరిన్ నడుస్తుంది. అలసటగా ఉంటుంది. దృష్టి లోపం ఉంటుంది.

షుగర్ ఉన్న వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాహార నిపుణుడు నమామి అగర్వాల్ కొన్ని సలహాలు ఇచ్చారు. **ఏ పండ్లు తింటే షుగర్ సమస్య పెరుగుతునందో వెల్లడించారు.** షుగర్ ఉన్న వారు అరటిపండు, ద్రాక్ష, సీతాఫలం, డ్రైఫ్రూట్స్ తినకూడదు. అరటిపండులో ఎక్కువ కార్బోహైడ్రేట్లు అంతకు మించి చక్కెర స్థాఇ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల సుగరు ఉన్న వారు ఇది తింటే రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. అందుకే డయాబెటిక్ రోగులు అరటిపండ్లను దూరం పెట్టాలని చెబుతుంటారు.

ద్రాక్షలో మ్యాచురల్ షుగర్స్..

ద్రాక్షలో మ్యాచురల్ షుగర్స్ ఉంటాయి. దీనిలో గ్లైసెమిక్ చాలా ఎక్కువగా ఉంటుంది. దానివ్ వల్లే రక్తంలో చక్కెర థాయిని పెంచుతుంది. అందుకే డయాబెటిక్ రోగులు దీన్ని దూరంగా ఉండటం మంచిదని వైద్యులు చెబుతున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు సీతాఫలం కూడా తినకూడదు. సీతాఫలం శరీరంలో ఇన్సులిన్ ని పాడు చేస్తుంది. ఇది కూడా రక్తంలో చక్కెర స్థాయి విపరీతంగా పెంచుతుని. అందుకే ఈ పండుకి సాధ్యమైనంత దూరంగా ఉండాలి.

**షుగర్ ఉన్న వాళ్లు వీటి జోలికి వెళ్లకపోతే బెటర్.. కాదంటే మాత్రం రిస్క్ లో పడినట్టే..!**

ఇక ఖర్జూరం, ఎండు ద్రాక్ష, అత్తిపండ్ల లాంటి డ్రై ఫ్రూట్స్ లో అధిక చక్కెర ఉంటుంది. అందుకే షుగర్ వ్యాధి ఉన్న వారు తినకూడదు. దాని బదులుగా మఖానా తింటే బెటర్. ఏదైనా పండు తినే ముందు డాక్టర్ లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

# సడెన్ కార్డియాక్ డెత్ రిస్క్ తగ్గించే చేపలు.. వారానికి 2 సార్లైనా తినాల్సిందే



**ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చేపల్లో అధికంగా ఉంటాయి.** ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. ధమనులలో ఫలకం పెరుగుదలను తగ్గిస్తుంది.

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వారానికి కనీసం రెండుసార్లు ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన చేపలను తినాలని సిఫార్సు చేస్తోంది. అన్ని చేపలు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలకు మంచి మూలాలు. చేపలలోని ఒమేగా-3, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. **తద్వారా గుండె జబ్బులతో మరణించే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.**

వారానికి కనీసం రెండుసార్లు చేపలు తినడానికి ప్రయత్నించాలి. ఇటువంటి చేపలలో ముఖ్యంగా ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా చేయడం వల్ల ఆకస్మిక కార్డియాక్ డెత్ రిస్క్ తగ్గుతుంది.

అనేక రకాల సీఫుడ్‌లలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు తక్కువ మొత్తంలో ఉంటాయి. **కొవ్వు చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి.** ఇవి గుండెకు చాలా మేలు చేస్తాయి.


చేపల వినియోగం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, కొంతమందికి చేపలు తిన్న తర్వాత అలెర్జీలు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి చేపలను ఎక్కువగా తింటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రోజూ ఈ టైంలో 15 నిమిషాల పాటు ఎండలో నిలబడితే సమృద్ధిగా విటమిన్ డీ!

**ఇంటర్నెట్ డెస్క్: శరీరానికి విటమిన్ డీ ఎంతో అవసరం.** కాల్షియం గ్రహించేందుకు, ఎముకల దృఢత్వానికి విటమిన్ డీ అవసరం. ఇది కండరాలు, నాడుల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అయితే, ఇటీవల కాలంలో అనేక మంది ఇళ్లూ, ఆఫీసులకే పరిమితం అవుతుండటంతో విటమిన్ డీ లోపం తలెత్తుతోంది. ఫలితంగా దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు విటమిన్ **డీ లోపం ఉన్న వాళ్లను అనేక శారీరక సమస్యలు వేధిస్తాయి.** నిత్యం నీరసంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు బాధ పెడతాయి. శారీరక శ్రమ లేని సందర్భాల్లో కూడా ఒళ్లంతా నొప్పులుగా, నీరసంగా అనిపిస్తోందంటే విటమిన్ డీ లోపం ఉన్నట్టు సందేహించాలని నిపుణులు చెబుతున్నారు.

ఇక విటమిన్ డీ లోపం సుదీర్ఘకాలం పాటు



కొనసాగితే అనేక సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వారిలో ఒస్టియోపోరోసిస్ వ్యాధి తలెత్తుతుంది. ఎముకలు బోలుగా మారి త్వరగా విరిగిపోతాయి. ఎండ తగలని వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఎక్కువ సేపు ఇళ్లల్లో గడిపే వృద్ధులు, లేదా దీర్ఘకాలిక రోగాలతో ఇంటికే పరిమితమైన వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికం. ఇక ముదురు మేని ఛాయ ఉన్న వారి శరీరంలో విటమిన్ డీ తక్కువగానే తయారవుతుందట. ఇలాంటి వారి చర్మంలో మెలనిన్ అనే పిగ్మెంట్ అధికంగా ఉండటంతో సూర్యరశ్మి తగిలినా కూడా ఆశించిన స్థాయిలో విటమిన్ డీ తయారు కాదట. ఇలాంటి వారు కచ్చితంగా నెలకోసారి విటమిన్ డీ సప్లిమెంట్లు తీసుకుంటే ఎముకల దృఢత్వానికి నిలుపుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

**ఎండలో నిలబడితే విటమిన్ డీ లోపం చాలా వరకూ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.** ముఖ్యంగా ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య కాలం ఇందుకు సరైనదని అంటున్నారు. ఈ సమయంలో కేవలం 15 నిమిషాలు ఎండలో నిలబడితే శరీరానికి తగినంత విటమిన్ డీ లభిస్తుందట. అయితే, స్లీవ్ లెస్ డ్రెస్ షార్ట్స్ వేసుకుని నిలబడి మంచి ఫలితం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

# మీ శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు తరుచుగా ఇలాంటి జబ్బులు వస్తాయి..



**ఎల్లప్పుడు కూడా అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు.** అయితే మనము ఎంత ఆరోగ్యంగా ఉన్నామనేది మన రోగనిరోధక శక్తి పైన ఆధారపడి ఉంటుంది. రోగనిరోధక శక్తి వల్ల వ్యాధులతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది.

అయితే కొంతమందిలో తరచుగా కొన్ని రకాలైనటువంటి జబ్బులు వస్తూ ఉంటాయి. ముఖ్యంగా జలుబు దగ్గు జ్వరం వంటివి తరచుగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. అయితే ఇవి రాకుండా ఉండడానికి రోగనిరోధక వ్యవస్థ మన్నే రక్షిస్తూ ఉంటుంది. **కొన్నిసార్లు రోగినిరోధక శక్తి చాలా తీవ్రమైన వ్యాధులతో కూడా పోరాడడానికి మనకు సహాయపడుతుంది.**

అయితే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉందని తెలుసుకోవడానికి ముందుగా మన శరీరంలో ఎటువంటి సంకేతాలు వస్తాయో తెలుసుకుందాం..

జలుబు దగ్గు- చాలామందిలో తరచుగా జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. అవి నయం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. దీనివల్ల మన రోగనిరోధక శక్తి బలహీ ఉందని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

కొంతమందిలో సంవత్సరానికి 3 నుండి 4 సార్లు జలుబు దగ్గు వస్తున్నట్లయితే అది రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పే తీవ్రమైన అనారోగ్య సమస్యగా మనము పరిగణించవచ్చు. గాయాలు త్వరగా మానవు- తక్కువగా ఉన్న వారిలో ఏదైనా గాయమైనప్పుడు అది మానడానికి చాలా సమయం పడుతుంది. అటువంటి అప్పుడు వీరిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉందని చెప్పవచ్చు..

**మహిళల్లో అవాంఛిత రోమాలు రావడానికి కారణాలేంటి తెలుసుకుందాం.**

తరచుగా ఇన్ఫెక్షన్లు- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు చిన్న చిన్న ఇన్ఫెక్షన్లు కూడా ఇబ్బంది పడుతూ ఉంటాయి.

ముఖ్యంగా వాతావరణంలో ఏ చిన్న మార్పు వచ్చినప్పుడు కూడా వీరిలో అనేక రకాలైనటువంటి ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముఖ్యంగా చెవి ఇన్ఫెక్షన్, సైనస్ ఇన్ఫెక్షన్ ,యూరిన్ ఇన్ఫెక్షన్ల వంటి రకరకాల ఇన్ఫెక్షన్లు తరచుగా వీరిని ఇబ్బంది పెడుతూ ఉంటాయి.. బలహీనత- కొన్నిసార్లు మనకు ఆహారం బాగా తిన్నప్పటి కూడా ఎటువంటి అనారోగ్య సమస్యలు లేనప్పుడు కూడా బలహీనంగా ఉంటారు. విశ్రాంతి తీసుకున్నప్పటికీ కూడా ఎక్కువగా అలసట బలహీనతగా అనిపిస్తుంది.

**అటువంటి అప్పుడు వారిలో రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పడానికి సంకేతం.**

రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా- మనం అనేక రకాల జబ్బుల నుండి ఇన్ఫెక్షన్ల నుండి కాపాడడానికి రోగ నిరోధక వ్యవస్థను పెంచుకోవడం చాలా ముఖ్యం. దీనికోసం మనం పోషకాహారాన్ని తీసుకోవాలి ఇందులో కూం ✓గాయలు పండ్లు పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతిని ఇవ్వాలి ముఖ్యంగా వ్యాయామం కూడా చాలా అవసరం విటమిన్ సి తీసుకోవడం వల్ల కూడా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**ధూమపానం మద్యపానం వంటివి కూడా మానివేయడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది.** పైన పేర్కొన్న సమాచారం వైద్య సలహా కాదు. పై సమాచారానికి ఎలాంటి శాస్త్రీయ రుజువులు లేవు. ఈ సమాచారాన్ని లేటెస్ట్ లీ ధృవీకరించడం లేదు. మీకు ఏదైనా అనారోగ్యం తలెత్తితే వెంటనే సర్టిఫైడ్ డాక్టర్ ను సంప్రదించండి

# ఐ లవ్ లింగోజిగూడ లోగో ఏర్పాటు

- 10 కోట్ల రూపాయలో వంతెన నిర్మాణం త్వరలో చెపడుతాం
- లింగోజిగూడ డివిజన్ ని మరింత అభివృద్ధి పతం వైపు నడిపిస్తా
- దర్పల్లి రాజశేఖర్ రెడ్డి లింగోజీగూడ కార్పొరేటర్
- జి. హెచ్. ఎం. సి ఫ్లోర్ లీడర్





**( తొలివార్త ) 08 మర్చి సరూర్నగర్ :** సరూర్నగర్ ప్రియదర్శిని పార్క్ నందు ఐ. లవ్ లింగోజిగూడ లోగో ని ఏర్పాటు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఐ లవ్ లింగోజిగూడా" లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ ఆవిష్కరించడం జరిగింది లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఇదే ప్రాంతం కి చెందిన వాడిని ఇక్కడే పెరిగి ఇక్కడే విద్యను అభ్యసించిన వాడిని ఇదే డివిజన్ కి కార్పొరేటర్ అవ్వడం అదృష్టం గా బావిస్తున్న అని నన్ను కార్పొరేటర్ గా అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎంతో రుణపడి ఉంటా అని అన్నారు లింగోజిగూడ డివిజన్ లో వర్షాకాలం వస్తే కొన్ని కాలనీలు నీట మునిగే పరిస్థితి ఉండేది అలాంటి పరిస్థితుల నుండి చాలా మేరకు డ్రైనేజీ వ్యవస్థ ని పునర్నిర్మించుకున్నాం అంతే కాకా నాకు ఉన్నటున్నటి అందాద సంవత్సర కాలం లో ఎంత విలుయితే అంత వరకు అభివృద్ధి చేయటానికి సిద్ధం గా ఉన్న అని ఈ ప్రజపాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సారద్యం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో దూసుకుపోతుంది అన్నారు అదే విదంగా దాదాపు 10 కోట్ల రూపాయతో సరూర్నగర్ లో వంతెన పనులు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో చేస్తా అన్నారు ఈ కార్యక్రమం లో భాగం అయినా లింగోజిగూడ డివిజన్ వాస్తవ్యులకి, నాయకులకి, కార్యకర్తలకి, కార్పొరేటర్ ధర్పెల్లి రాజశేఖర్ రెడ్డి సన్మానించారు ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మీరు ఈ కూరగాయల నీటిని తాగితే, కొవ్వు కాలేయ సమస్య నుండి బయటపడండిబి తీవ్రమైన సమస్యలను కూడా పరిష్కరిస్తుంది !





**ఫ్యాటీ లివర్‌కు పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?:** ఫ్యాటీ లివర్ అనేది ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. కొవ్వు లిపిడ్లు దాని రోగులలో కాలేయంలో పేరుకుపోతాయి మరియు తరువాత కాలేయ పనితీరును నెమ్మదిస్తుంది.

**ఊబకాయం మరియు మధుమేహంతో బాధపడుతున్న రోగులు ఈ సమస్యకు ఎక్కువగా గురవుతారు.** ఆయిల్, ఫ్రక్టోజ్ మరియు క్యాలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది.

అటువంటి పరిస్థితిలో దానిని నియంత్రించడం మీ ఇష్టం

జీవనశైలి మెరుగుపరచాలి మరియు ఆహారం కూడా మార్చాలి. పచ్చి కూరగాయలు, ముఖ్యంగా పాలకూరను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దీన్ని నియంత్రించుకోవచ్చు. నిజానికి పాలకూర నీళ్లలో ప్రొటీన్లతో పాటు ఐరన్, విటమిన్ ఎ ఉంటాయి. అంతేకాకుండా ఇది క్లెన్సర్‌గా కూడా పనిచేస్తుంది మరియు దాని భేదిమందు లక్షణాల వల్ల అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి కాలేయానికి పాలకూర నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి.

**కొవ్వు కాలేయానికి పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?**

కాలేయంలో నిల్వ ఉన్న కొవ్వును కరిగించడానికి పాలకూర నీరు సహాయపడుతుంది. ఇది మీ కాలేయం యొక్క పనితీరును వేగవంతం చేస్తుంది, ఇది శరీరం యొక్క మిగిలిన విధులను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిజానికి పాలకూర నీరు కాలేయ కణాలలోకి వెళ్లి వాటిని బయటకు పంపుతుంది. అప్పుడు దాని వేడి కొవ్వు లిపిడ్లను కరిగించడంలో సహాయపడుతుంది. ఈ విధంగా ఇది కాలేయ నిర్విషీకరణ ఏజెంట్‌గా పనిచేస్తుంది.

**పాలకూర నీరు ఎలా తాగాలి?**

కొవ్వు కాలేయం కోసం పాలకూర నీరు త్రాగడానికి సరైన మార్గం బచ్చలికూర నీటిని తీసుకొని దానికి కొద్దిగా నల్ల ఉప్పు కలపడం. తర్వాత కొద్దిగా మరిగించి ఈ నీటిని తాగాలి. ఈ నీటిని వేడి చేసిన తర్వాతే తాగాలి. అప్పుడే అది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. ఎందుకంటే ఈ సమయంలో ఇది మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

**ఈ సమస్యలను తగ్గిస్తుంది**

పాలకూర నీరు మీ పొట్టకు చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం మరియు ప్రేగు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తహీనతను నిరోధించే ఐరన్ మరియు కంటి చూపును మెరుగుపరిచే విటమిన్ ఎ కూడా ఇందులో ఉంటుంది.

# రోగాలన్నీ మటుమాయం చేసే పవరున్న చెట్టు.. సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని



**దీన్ని మారేడు అంటారు. ఇది నీటిని శుద్ధి చేస్తుంది.** కీళ్ల సంబంధ వ్యాధులను, విరేచనాలను తగ్గిస్తుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను వృద్ధిచేస్తుంది.

**శరీర దుర్వాసనను తగ్గిస్తుంది.** అనేక ఔషధాల తయారీలో ఉపయోగపడుతుంది. సూక్ష్మక్రిమి సంహారిణిగా బాగా పని చేస్తుంది. మారేడు దళము గాలిని, నీటిని దోష రహితము చేస్తుంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, వేళ్ళు, ఆకులు, పూవులు అన్నీ కూడా ఔషధములుగా ఉపయోగపడతాయి. అతిసార వ్యాధికి దీని పండ్ల రసాయనం చాలా మంచి మందు. ఆయుర్వేదములో వాడు దశమూలములలో దీని వేరు ఒకటి. మొలలకు ఇది మంచి ఔషధము. మెంతిపొడితో కలిపి తీసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీని ఆకుల రసము షుగర్ వ్యాధి నివారణకు చాలా మంచిది.

మారేడు పండ్ల వాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. **దీనిని శరీరానికి చల్లదనాన్నిచ్చే గుణం ఉంది.** అలాగే విరేచనకారిగా కూడ పనిచేస్తుంది. సగం పండిన పండు జీర్ణ శక్తిని పెంచుతుంది. బాగా పండిన పండులోని గుజ్జు రోజూ తింటే దీర్ఘకాలికంగా మలబద్ధ సమస్యతో సతమతమయ్యే వారికి ఎంతో ఉపయోగపడుతుంది. మారేడు గుజ్జుని పాలు, పంచదారతో కలిపి తీసుకుంటే వేసవి పానీయంగా కూడా బావుంటుంది. ప్రేగులను శుభ్రపరచడమే కాకుండా, వాటిని శక్తివంతంగా కూడా తయారుచేస్తుంది. మారేడులో ఉన్న విచిత్రం ఏమిటంటే బాగా పండిన పండు విరేచనకారిగా ఉపయోగపడితే, సగంపండిన పండు విరేచనాలు ఆగటానికి ఉపయోగపడుతుంది. జిగురు విరేచనాలవుతున్నా సగం పండిన మారేడు పండు ఎంతో ఉపకరిస్తుంది. విరేచనాలు తగ్గడానికి గుజ్జుగా కంటే ఎండబెట్టి, పొడుము గా చేసినది బాగా ఉపకరిస్తుంది.

**మారేడు ఆకుల కషాయాన్ని కాచుకుని తాగితే హైపవర్ ఎసిడిటీ లాంటి గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గుతాయి.** మారేడు ఆకుల కషాయాన్ని నువ్వుల నూనెతో కలిపి కాచి, దానిని తలస్నానానికి ముందుగా రాసుకుంటే తలస్నానం చేసిన తర్వాత జలుబు, తుమ్ములు వచ్చేవారికి బాగా ఉపయోగపడుతుంది. బిల్వ ఆకులు జ్వరాన్ని తగ్గిస్తాయి. బిల్వ ఆకుల కషాయము తీసి అవసరము మేరకు కొంచం తేనె చుక్కలు కలిపి తాగితే జ్వరము తగ్గుతుంది. కడుపు లోను, పేగులలోని పుండ్లు తగ్గించే శక్తి బిల్వ ఆకులకు, ఫలాలకు ఉన్నది. మలేరియాను తగ్గించే గుణము బిల్వ ఆకులకు , ఫలాలకు ఉన్నది. బిల్వ ఫలం నుండి రసం తీసి దానికి కొద్దిగా అల్లం రసం కలిపి తాగితే రక్తసంబంధిత ఇబ్బందులనుండి ఉపశమనం కలుగుతుంది. బిల్వ వేరు, బెరడు, ఆకులను ముద్దగా నూరి గాయాల మీద అద్దితే త్వరగా మానుతాయి. క్రిమి, కీటకాల విషానికి విరుగుడుగా పనిచేస్తుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 09 - 03 - 2025

# కాలుష్యరహితనగరంగా ఢిల్లీ

ఢిల్లీ శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. కొత్త పార్టీ అధికారంలోకి వచ్చింది.. ప్రజాస్వామ్య నర్తన మహత్యమిది. అయితే ఈ సారి పాలక పక్షం మారిపోవడంలో ఢిల్లీ శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. కొత్త పార్టీ అధికారంలోకి వచ్చింది.. ప్రజాస్వామ్య నర్తన మహత్యమిది. అయితే ఈ సారి పాలక పక్షం మారిపోవడంలో ఒక కీలక వ్యత్యాసమున్నది. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారు అన్న ప్రశ్నకు సమాధానంగా పలు అపరిష్కృత సమస్యలను ఓటర్లు ప్రస్తావించారు.. అవన్నీ ఢిల్లీ ప్రజలను ఎడతెగకుండా వేధిస్తున్నవే. అయినప్పటికీ అధికార పార్టీ వాటిని పరిష్కరించేందుకు సరైన ప్రాధాన్య మివ్వలేదు. ఏమిటా సమస్యలు? ఢిల్లీ నగరంలో 22 కిలోమీటర్ల పొడవునా ప్రవహిస్తున్న యమునా నది కాలుష్య కూపంగా మారిపోవడం అన్ని సమస్యలలోకి అగ్రగణ్యమైనది. ఆరోగ్యకరమైన శ్వాసను నిరోధిస్తున్న వాయుకాలుష్యం, వీధుల్లో పేరుకుపోతున్న చెత్త కుప్పలు మొదలైనవి కూడా ఢిల్లీవాలాలను పీడిస్తున్న సమస్యలు. ఇటువంటి పర్యావరణ సమస్యలను రాజకీయ పక్షాలు తమ ఎన్నికల ప్రణాళికలలో తప్పక ప్రస్తావించేవి, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చేవి. అయితే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఢిల్లీ వాసులు ఆ సమస్యల గురించి గొంతెత్తి చెప్పారు, ఎప్పుడు పరిష్కరిస్తారని రాజకీయ పార్టీలను, వాటి అభ్యర్థులను నిలదీశారు. ప్రజల ఈ నిక్కచ్చి వైఖరి పరిస్థితులలో మార్పుకు తప్పకుండా దారితీయగలదనే ఆశాభావం కలిగిస్తోంది.యమునా నదిని పరిశుభ్రం చేసి, నిర్మల వాహినిగా మార్చేందుకు పూనుకుంటున్న కొత్త ప్రభుత్వం కొన్ని వాస్తవాలను స్పష్టంగా గుర్తుంచుకోవాలి. మొదటిది–అధికారం నుంచి దిగిపోయిన ప్రభుత్వమూ, దానికి ముందున్న ప్రభుత్వమూ యమునా నదిని పరిపూర్ణంగా స్వచ్ఛపరిచేందుకు నిబద్ధతతో శ్రద్ధాసక్తులు చూపాయి. సందేహం లేదు. ఒక మురుగునీటి కాలువగా తయారయిన యమునా నదిలో పూర్వపు స్వచ్ఛతను పునరుద్ధరించేందుకు అన్ని ప్రభుత్వాలూ సంకల్పించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ రెండూ యమునానది ప్రక్షాళనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, ఖర్చు చేశాయి. ఇక్కడ చెప్పవలసినదేమిటంటే ప్రభుత్వాల నిబద్ధత, ఆర్థిక వనరుల లభ్యతకు సంబంధించి ఎటువంటి లోటు లేదు.ఇక రెండోది– యమునా నదిని సంపూర్ణంగా పరిశుభ్రం చేసేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక ఉన్నది. ఎంతయినా అది దేశ రాజధాని గుండా ప్రవహిస్తోంది కదా. అయితే ఈ కార్యాచరణ ప్రణాళిక అమలవుతున్న తీరుతెన్నులను ఉన్నత న్యాయస్థానాలు క్రమబద్ధంగా సమీక్షిస్తున్నాయి. ప్రతినెలా ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం చాలా శ్రద్ధగా ఒక నివేదిక కోర్టుకు సమర్పిస్తోంది. కనుక కొత్తగా అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వం యమునా నది ప్రక్షాళనకు అసలేమీ జరగలేదని, ఆ విషయం గురించి పట్టించుకోలేదని ఎట్టి పరిస్థితులలోను భావించకూడదు. ఎన్నికల ప్రచార పర్వంలో మాత్రమే అటువంటి విమర్శలు అభియోగాలు చెల్లుబాటు అవుతాయి. అయితే ఇప్పుడు నిర్ణయాత్మకంగా చర్యలు చేపట్ట వలసి ఉన్నందున అటువంటి వాద ప్రతివాదాలు ఎంతమాత్రం అర్థవంతమైనవి కాబోవు.నిబద్ధతా పూర్వకమైన లక్ష్య శుద్ధితో, వేల కోట్ల రూపాయాలు ఖర్చు చేసినప్పటికీ యమునా నది పరిస్థితి ఎందుకు మెరుగుపడలేదు? ఈ విషయమై ఇప్పుడు నిశిత, నిష్పాక్షిక చర్చ జరగవలసి ఉన్నది. యమునా నది ఢిల్లీ నగరంలోకి ప్రవేశిస్తున్న పల్లా అనే ప్రదేశంలో యమునా జలాల నాణ్యత సంవత్సరం పొడుగునా అనేకనెలల్లో శ్రేష్ఠంగా ఉంటుందని ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ నెలవారీ నివేదిక స్పష్టంగా పేర్కొంటోంది. అయితే ఢిల్లీలోకి ప్రవేశించి తన 22 కిలోమీటర్ల ప్రస్థానాన్ని ఆరంభించిన తరువాత కొద్ది కిలోమీటర్ల దూరంలోనే యమునా వాహిని కాలుష్యమయమైపోతోంది. ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్ వద్ద నీటి నాణ్యతను తనిఖీ చేసే సమయానికి నదీజలాల్లో ఆక్సిజన్ పూర్తిగా హరించుకుపోతోంది. ఆక్సిజన్ కొరవడడమంటే యమునా జలాలు జీవరహితంగా మారిపోవడమే. దీన్నిబట్టి ఢిల్లీ నగరంలో నది ఒక మృత వాహినిగా అయిపోయిందని చెప్పక తప్పదు. వాస్తవమేమిటంటే కార్యాచరణ పథకం ప్రభావవంతం కావాలంటే దాన్ని పునః రూపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. యుమునా నది ప్రక్షాళనకు మనం చేయవలసినవి సరిగ్గా చేయడం లేదు. ఇదొక నిష్ఠుర సత్యం. దీన్ని అర్థం చేసుకోవలసిన అవసరమున్నది. ఈ దృష్ట్యా యమునా నది ప్రక్షాళన అజెండా ఎలా ఉండాలి?తొలుత మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీడీ) నిర్మించడం పైనే కాకుండా నిలిపివేసి, శుద్ధికి తీసుకువెళ్లే మురుగు పరిమాణంపై కూడా దృష్టి పెట్టాలి. అంటే ఢిల్లీలోని చాలా విస్తృత ప్రాంతాలు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థలతో అనుసంధానం కాబడలేదనే వాస్తవాన్ని అంగీకరించవలసి ఉన్నది. ప్రస్తుత కార్యచరణ పథకం ఈ అనుసంధాన పనులకు పెద్దగా ప్రాధాన్యమివ్వడంలేదు. ఈ కారణంగానే సెప్టిక్ ట్యాంక్‌ల నిర్వహణకు డి%–%స్లడ్జింగ్ ట్యాంకర్స్‌పై ఆధారపడడం మినహా ప్రజలకు మరో ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. చేపట్టవలసిన కీలక చర్య డి%–%స్లడ్జింగ్ ట్యాంకర్లు అన్నిటినీ రిజిస్టర్ అయ్యేలా చూడాలి. వాటిలో జీపీఎస్ ఏర్పాటును తప్పనిసరి చేయాలి. ఆ ట్యాంకర్ల కదలికలను పర్యవేక్షించేందుకు ఒక కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేయాలి. సెప్టిక్ ట్యాంక్‌లలోని పంకంను విధిగా శుద్ధి కేంద్రాలకు తీసుకువెళ్లేలా చూడాలి. దీనివల్ల ఉపయోగించిన నీటిని, శుద్ధి చేసిన మలాన్ని పునః ఉపయోగించుకోవడం వీలవుతుంది. ఇక రెండోది శుద్ధిచేసిన వ్యర్థ జలాలను మోరీలలోకి వదలకూడదు. ఎందుకని? అలా చేయడం వల్ల అనుసంధానం కాబడని ప్రదేశాల నుంచి వచ్చిన శుద్ధిచేయబడని వ్యర్థజలాలతో కలిసిపోతాయి. శుద్ధిచేసిన మురికి ద్రవాలు, పదార్థాలను పునః ఉపయోగించాలి. ఢిల్లీ ఎకనామిక్ సర్వే ప్రకారం శుద్ధిచేసిన వ్యర్థ జలాలలో కేవలం 10 శాతాన్ని మాత్రమే తిరిగి ఉపయోగించుకోవడం జరుగుతోంది. చాలా ఎస్టీపీలు నది సమీపప్రాంతాలలో ఉండడం లేదు. ఈ కారణంగా శుద్ధిచేసిన వ్యర్థజలాలను శుద్ధి చేయబడని మురుగునీటిని నదికి తీసుకువెళుతున్న మోరీలలోకి వదిలివేయడం జరుగుతోంది. మరి యమునా జలాల నాణ్యత మెరుగ్గా ఉండకపోవడంలో ఆశ్చర్యమేముంది? ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని 22 మోరీల నిర్వహణకు ప్రాధాన్యమిచ్చేలా కార్యాచరణ పథకంలో మార్పులు చేయవలసిన అవసరమున్నది. ప్రతి మోరీ నిర్వహణకు ఒక ప్రత్యేక ప్రణాళికను ఉండేలా ఢిల్లీ ప్రభుత్వం శ్రద్ధ చూపాలి. శుద్ధిచేయబడని మురుగునీరు నదిలోకి పారకుండా నిరోధించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించాలి. శుద్ధిచేసిన వ్యర్థ జలాలను శుద్ధిచేయబడని వ్యర్థ జలాలతో కలవకుండా చూడాలి.ప్రస్తుతం ఢిల్లీ నగరం యమునానది నుంచి నీటిని తీసుకుని మురికి నీటిని తిప్పి పంపిస్తుంది. అలా కాకుండా నీటిని తీసుకుని శుద్ధిచేసిన వ్యర్థజలాలను మాత్రమే తిరిగి నదికి పంపేలా జాగ్రత్త వహించాలి. అప్పుడు మాత్రమే ఢిల్లీలో యమునా నది స్వచ్ఛ వాహినిలా పునర్జీవిస్తుంది.

# సర్కారును మహిళలు నమ్మేదెలా?




రాష్ట్రంలోని మహిళా సమాఖ్యల పేరిట బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిచ్చేలా ప్రభుత్వం అనుమతులు జారీచేసింది.రాష్ట్రంలోని మహిళా సమాఖ్యల పేరిట బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిచ్చేలా ప్రభుత్వం అనుమతులు జారీచేసింది. మొత్తం 600 బస్సులు కొనుగోలు చేయాలని, అందుకోసం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ–సెర్ప్ నుంచి తొలి విడతగా రూ.54 కోట్లు విడుదల చేసింది.మహాలక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని 2023, డిసెంబర్‌లో ప్రారంభించిన రేవంత్ ప్రభుత్వం ఆర్టీసీకి ఇవ్వాల్సిన బకాయిలను విడుదల చేయటంలో అలసత్వం ప్రదర్శిస్తున్నది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో డిపోలు, బస్టాండ్‌ల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జీరో టికెట్ల జారీ ద్వారా ప్రతి నెలా సుమారు రూ.400 కోట్లు ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉన్నది. ఈ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవంతో పేరుకుపోతూనే ఉన్నాయి. గతంలో కంటె ఆక్యుపెన్సీ నిష్పత్తి భారీగా పెరిగినప్పటికీ అవన్నీ కాగితాల మీదే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన వందల కోట్ల బకాయిలు ఆర్టీసీకి వచ్చినప్పుడే ఆ సంస్థ లాభాల్లోకి వెళ్లి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించగలుగుతుంది.ఇలా సొంత కార్పొరేషన్‌కే బకాయిలు ఇవ్వని ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి వాళ్లకు మాత్రం ఏడేండ్లు క్రమం తప్పకుండా ఇవ్వాల్సిన నిధులను ఇస్తుందా అన్నది అనుమానమే. మహిళా సంఘాలను ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకువెళ్తామని చెప్తున్న ప్రభుత్వం మాటలను మహిళలు ఎలా నమ్మేది?. ఇప్పటికే కిలోమీటర్‌కు అత్యంత తక్కువ కోట్ చేసిన వాళ్ల బస్సుల్నే అద్దెకు తీసుకున్న ఆర్టీసీ వ్యవహార శైలి వల్ల బస్సుల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 40 శాతం మంది అద్దె బస్సుల యజమానులు తమ వాహనాలను ఒప్పందం నుంచి తప్పించి విద్యాసంస్థలతో ఒప్పందం కుదుర్చుకుం టున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీకి మొత్తం 10 వేల బస్సులుండగా అందులో 3,300 బస్సులు ఒప్పంద ప్రాతిపదికన తీసుకున్నవే. సుమారు వెయ్యి బస్సులు తమ ఒప్పందం నుంచి తప్పుకున్నాయి. కొన్నిసార్లు కార్పొరేషన్ లాభాలు లేని రూట్లలో ఉన్న అద్దె బస్సుల సంఖ్యను తగ్గిస్తున్నది.అద్దె బస్సులకు గత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.150 కోట్ల చెల్లింపులు బాకీ ఉన్నది. ఇప్పుడు మహిళా సంఘాల ద్వారా తీసుకుంటున్న బస్సులకు మాత్రం సమయానికి చెల్లిస్తారన్న నమ్మకం కలగడం లేదు. మరోవైపు ఆర్టీఏల దగ్గర ప్యాసింజర్ బస్సులను, విద్యార్థులను చేర్చే బస్సులుగా మార్చే దరఖాస్తులు ఎక్కువవుతున్నాయి. అంటే కార్పొరేషన్‌తో పాటు అద్దె బస్సు యజమానులు ఆయా రూట్లలో బస్సులను నడిపించటానికి ఇష్టపడటం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన విధానాల ప్రకారం మహిళాసంఘాల బస్సుల నిర్వహణ ఆర్టీసీ చూసుకొని ప్రతి నెల రూ.77 వేలు చెల్లించనున్నది. వాళ్ల చేత బస్సులు కొనుగోలు చేయించి ఈఎంఐలు సరిగ్గా కట్టేలా ఆర్టీసీ, ప్రభుత్వం ఎంతవరకు సహకరిస్తాయన్నది సందేహాస్పదం. మరోవైపు ఏకంగా 637 బస్సులు 15 ఏండ్ల కాలాన్ని పూర్తిచేసుకున్నాయి. వీటితో సంస్థ నిర్వహణ భారంగా మారింది. ప్రతిసారి బస్సులు రోడ్లపై ఆగిపోవటం రిపేర్లు, నిర్వహణ సరిగ్గా లేకపోవటం వల్ల ఇంధనం ఖర్చు పెరుగుతున్నది. మహిళా సమాఖ్యలు కొనుగోలు చేసే బస్సులు మండల స్థాయిలో తిప్పుతామని ఆర్టీసీ స్పష్టం చేసింది. లాభాలు లేని రూట్లలో ఈ బస్సులు తిప్పటం వల్ల కొన్నేండ్లలోనే ఆ బస్సులు నష్టాలను చూపే ప్రమాదం ఉన్నది.ఆర్టీసీ ఇలా అద్దెకు తీసుకున్న బస్సులను డిమాండ్ ఉన్న దారుల్లో నడిపినప్పుడే మహిళా సంఘాల బస్సులు లాభాలు ఆర్జిస్తాయి. అవసరమైతే ఈ 450 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చులు తగ్గి ఆ మేరకు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. కానీ, ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం వల్ల బస్సుల నిర్వహణ, రిజిస్ట్రేషన్, ఇంధన ఖర్చులు, దారులపై ఎలాంటి అవగాహన లేని మహిళా సమాఖ్యలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. అందుకే వాళ్లకు సరైన రీతిలో అవగాహన, శిక్షణ కల్పించాలి. ఆర్టీసీ సైతం అద్దె బస్సులపైనే కాకుండా సొంతంగా బస్సులు కొనుగోలు చేసి ప్రయాణికుల డిమాండ్‌కు తగ్గట్టు నడిపించాలి. కాలం తీరిన బస్సుల స్థానంలో నూతనంగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలి.

# అయోమయంలో భారత యువత !



డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, అభ్యంతరాలతో భారత యువత అయోమయంలో పడింది. 'దూరపు కొండలు నునుపు' అన్న ట్టు తయారైంది అగ్రరాజ్యంలోని ఉన్నత విద్య.డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, అభ్యంతరాలతో భారత యువత అయోమయంలో పడింది. 'దూరపు కొండలు నునుపు' అన్న ట్టు తయారైంది అగ్రరాజ్యంలోని ఉన్నత విద్య. ప్రపంచం మొత్తం తమ చెప్పుచేతల్లో ఉండాలని భావిస్తున్న ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇతర దేశాలకు మరణశాసనంగా మారుతున్నాయి.2024, మే నాటికి దేశం వెలుపల నివసిస్తున్న భారతీయుల సంఖ్య దాదాపు 3.5 కోట్లు. ఇందులో సుమారు 1.58 కోట్ల మంది నాన్ రెసిడెంట్ ఇండియన్లు (ఎన్ఆర్ఐ). యూకే, కెనడా, అమెరికా, జర్మనీ, జపాన్, మలేషియా, దక్షిణాఫ్రికా, యూఏఈ, సౌదీ అరేబియా, సింగపూర్, మారిషస్, మయన్మార్ వంటి దేశాల్లో భారతీయులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఎక్కు మంది విద్యార్థులే. దశాబ్దాలుగా సాగుతున్న ఈ సంప్రదాయానికి ట్రంప్ మంగళం పాడారు. అమెరికాలో చదువుకొనే విద్యార్థులు బుద్ధిగా చదువుకోవాలి తప్పితే పార్ట్‌టైం ఉద్యోగాలు చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఇది భారత్ సహా అనేకదేశాల విద్యార్థులకు శరాఘాతంగా మారింది. వర్క్ వీసా తో అమెరికా వెళ్లి పనిచేస్తున్న వారి కంటే ఉన్నత విద్యనభ్యసించేందుకు వెళ్లి ఖర్చుల వెతలు తీర్చుకొనేందుకు పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్నవారే ఎక్కువ. ఎలాంటి ధ్రువీకరణ పత్రాల్లేకుండా అక్కడ నివసిస్తున్న వందల మంది భారతీయులను ఇటీవల భారత్‌కు తరలించారు.అమెరికా నుంచి పెద్ద ఎత్తున వెనక్కి వస్తున్న వారితో దేశంలో నిరుద్యోగ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. 2024, జూన్ నాటికి దేశంలో నిరుద్యోగిత రేటు 9.2 శాతంగా ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. జీ–20 దేశాల నిరుద్యోగిత రేటులో భారత్ మూడో స్థానంలో ఉన్నది. మరోవైపు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనూ నిరుద్యోగం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. 2024, మేలో గ్రామీ ణ ప్రాంతాల్లో ఇది 6.3 శాతం ఉండగా, జూన్ నాటికి 9.3 శాతానికి ఎగబాకింది. పట్టణ ప్రాంతాల్లో అదే ఏడాది మే నెలలో 8.6 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు జూన్ నాటికి 8.9 శాతానికి పెరిగింది. కార్మిక భాగస్వా మ్య రేటు (లేబర్ పార్టనర్‌షిప్ రేట్) మేలో 40.8 శాతం ఉండగా జూన్ నాటికి 41.4 శాతానికి పెరిగింది. 2024, జూన్‌లో ఉపాధి రేటు 38 శాతం నుంచి 37.6 శాతానికి దిగజారింది.ఈ నేపథ్యంలో భారత్‌లో నిరుద్యోగ సమస్య మరోమారు భయపెట్టే అవకాశం కనిపిస్తున్నది. ఎన్నో ఆశలు పెట్టుకొని, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అమెరికా వెళ్లిన యువత ఇప్పుడు ఏం చేయాలో పాలుపోని స్థితిలో కూరుకుపోయింది. పార్ట్‌టైం ఉద్యోగాలతో చదువులు నెట్టుకొస్తు న్న యువత చదువు ముందుకుసాగేదెలానో తెలియక అల్లాడిపోతున్నారు. ఇప్పటికే తమ కోసం ఎన్నో త్యాగాలు చేసిన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టలేక తమలో తామే మథనపడుతున్నారు. అమెరికా నుంచి వచ్చిన వారి వివరాలు ప్రభుత్వం వద్ద ఉంటాయి కాబట్టి తక్షణమే వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. భయాందోళనల మధ్య భారత్ చేరుకున్న వారిలోని నైపుణ్యాన్ని పరిగణనలోకి తీసుకుని స్టార్టప్‌లు నెలకొల్పేందుకు సాయం చేయాలి. అలా చేయడం వల్ల ఒకరిద్దరికే కాకుండా వారి ద్వారా మరెంతోమంది నిరుద్యోగులకు ఆసరా లభిస్తుంది. కాబట్టి ఈ విషయం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన నిర్ణయం తీసుకోవాలి.

# శ్రీపతి.. యువతకు ఆదర్శం




మనసుపెట్టి కష్టపడితే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని నిరూపించింది ఓ గిరిజన యువతి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యువతీయువకులు తెలుసుకోవాల్సిన ఓ చదువుల తల్లి జీవితం ఇది. రెండు రోజుల బిడ్డతో పోటీ పరీక్షకు హాజరై విజయం సాధించింది.మనసుపెట్టి కష్టపడితే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని నిరూపించింది ఓ గిరిజన యువతి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యువతీయువకులు తెలుసుకోవాల్సిన ఓ చదువుల తల్లి జీవితం ఇది. రెండు రోజుల బిడ్డతో పోటీ పరీక్షకు హాజరై విజయం సాధించింది. స్వతంత్ర భారతదేశంలో 77 ఏండ్ల తర్వాత తమిళనాడులో మొట్టమొదటి మహిళా గిరిజన న్యాయమూర్తిగా రికార్డుకెక్కింది. ఆ ఎస్టీ యువతి పేరు వి.శ్రీపతి.తమిళనాడులోని తిరువన్నామలై దగ్గర జువ్వాది పర్వతశ్రేణుల మధ్య ఉన్న గిరిజన గూడెం పులియూర్ గ్రామానికి చెందిన 23 ఏండ్ల శ్రీపతి తండ్రి కాలియప్పన్, తల్లి మల్లిక. శ్రీపతికి ఒక చెల్లెలు, ఒక తమ్ముడు ఉన్నారు. చెన్నై నుంచి 250 కిలోమీటర్ల దూరంలో ఏ మాత్రం సౌకర్యాలు లేని ఆ గ్రామంలో ఆమె తల్లిదండ్రులు పోడు వ్యవసాయం చేసుకొని జీవించేవారు. వారు ఎక్కడికైనా వెళ్లడానికి బస్సు ఎక్కాలంటే 15 కిలో మీటర్లు నడవాలి. అంతటి మారుమూల గిరిజన గ్రామం అది. వారిది 'మలయలి' అనే అత్యంత వెనుకబడిన గిరిజన తెగ. ఆ తెగలో అమ్మాయిలను చదివించడం, బయటకు పంపడంపై అనేక ఆంక్షలు ఉన్నాయి. శ్రీపతి తల్లిదండ్రులు వాటిని పట్టించుకోలేదు. పిల్లలను చదివించాలన్న కోరిక వారిలో బలీయంగా ఉన్నది. ఆ గూడెంలో పాఠశాల, కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడంతో పిల్లల చదువు కోసం వారు తిరుపత్తూరు జిల్లా ఎలగిరి హిల్స్‌కు దగ్గరలోని 'అత్నావర్' అనే పల్లెకు వలస వెళ్లారు. అక్కడ కూడా పోడు వ్యవసాయమే చేసేవారు. పిల్లల చదువు ముఖ్యమనుకున్నారు. యలగిరి హిల్స్‌లో మంచి స్కూల్ ఉందని సంతోషించారు. శ్రీపతి ప్రాథమిక విద్య, ఇంటర్ అక్కడే అభ్యసించింది.కలియప్పన్ పర్యాటక ప్రదేశాల్లో హౌస్ కీపింగ్ వంటి పనులు చేసేవారు. శ్రీపతి చదువులో బాగా రాణించింది. మంచి మార్కులతో ఉత్తీర్ణురాలవుతూ ఉండేది. ఉన్నత చదువులు చదవాలన్నది ఆమె కోరిక. ఇంటర్‌లో మంచి మార్కులతో పాసైంది. ఆమె పట్టుదలను చూసి తల్లిదండ్రులు ఆమెను తిరువణ్ణామలైలో 5 సంవత్సరాల లా కోర్సులో చేర్పించారు. అయితే, కుటుంబ నేపథ్యం, బంధువుల ఒత్తిడి వల్ల శ్రీపతికి చిన్న వయసులోనే వెంకట్రామన్ అనే యువకుడితో పెండ్లి చేశారు.వివాహమైనా శ్రీపతి చదువు మాత్రం ఆపలేదు. పట్టుదల వీడలేదు. డాక్టర్ అంబేద్కర్ లా విశ్వవిద్యాలయంలో పీజీ చేసింది. అప్పుడే తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు జూనియర్ సివిల్ జడ్జి ఉద్యోగాల భర్తీకి పోటీ పరీక్షకు ప్రకటన జారీ చేశారు. అప్పటికే ఆమె గర్భవతి. అయినా పట్టువదల కుండా ఆ పోటీ పరీక్షకు దరఖాస్తు చేసింది. సరిగ్గా పరీక్ష సమయానికి డెలివరీ డేట్ వస్తుందని ఆందోళన చెందింది. తల్లిదండ్రులు, తనకు ఇష్టమైన టీచర్ మహాలక్ష్మి, భర్త వెంకట్రామన్ శ్రీపతికి ధైర్యం చెప్పారు. పోటీ పరీక్షకు ప్రిపేర్ కావాలని ప్రోత్సహించారు. శ్రీపతి ఆ పరీక్షని ఓ యజ్ఞంలా భావించింది. తల్లి మల్లిక అండతో రాత్రి పగలు చదివి పరీక్షకు సిద్ధమైంది. ఓ పక్క పరీక్ష తేదీ, మరో పక్క డెలివరీ డేట్ దగ్గర పడుతున్నాయి. పరీక్ష తేదీ కంటే డెలివరీ సమయమే రెండు రోజులు ముందు వచ్చింది. అయినా, పుస్తకాలు వదల్లేదు. ప్రిపరేషన్ కొనసాగించింది.2023 నవంబరు 27 శ్రీపతి పండంటి పాపకు జన్మనిచ్చింది. రెండు రోజులకే 29న పరీక్ష. పరీక్ష రాయాలని శ్రీపతి పట్టుబట్టింది. వద్దని వైద్యులు హెచ్చరించినా వినలేదు. తాను కష్టపడి చదివిన చదువు వృథా కాకూడదని అనుకుంది. తల్లిదండ్రులు, భర్త సహకారంతో పసిగుడ్డుతో ప్రయాణమైంది. పచ్చి బాలింత అయిన శ్రీపతి యలగిరి హిల్స్ నుంచి కారులో నాలుగున్నర గంటలు ప్రయాణించి పోటీ పరీక్ష రాసింది. విజయం సాధించింది. 2024 ఫిబ్రవరి 15న సివిల్ జడ్జి పోస్టుకు ఎంపికైంది. రాష్ట్రంలో జడ్జి అయిన మొట్టమొదటి గిరిజన మహిళగా రికార్డులకెక్కింది. యువతకు ఆదర్శ మహిళ అయింది. తమిళనాడు ప్రభుత్వ 'ద్రవిడ మోడల్' విధానంలో రూపొందించిన 'ద తమిళ మీడియం యాక్ట్' ప్రకారం తమిళ మీడియంలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తారు. ఈ చట్టం శ్రీపతి జడ్జిగా ఎంపిక కావడానికి ఉపయోగపడిందని భావిస్తున్నారు. ఎందరు చెప్పినా వినకుండా ప్రాణాలకు తెగించి 200 కిలోమీటర్లు ప్రయాణించి పరీక్ష రాసిన రెండు రోజుల బాలింత శ్రీపతి సంకల్పం నేటి తరానికి ఆదర్శం. పెండ్లి చేసుకున్న తర్వాత కూడా చదువు ఆపకుండా, పోటీ పరీక్షలకు సిద్ధమై విజయం సాధించిన శ్రీపతికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అభినందనలు.

# మహిళా విముక్తిలో ఓ అంకం




'కన్యాశుల్కం' నాటకం గుర జాడను అత్యుత్తమ నాటక రచ యి తగా తెలుగు సాహిత్యంలో నిలిపింది. ఈ నాటకాన్ని 'జగన్నాథ విలాసినీ సభ' 1892 ఆగస్టులో మొదట ప్రదర్శించింది. కన్యాశు ల్కంలో ప్రధానమైన సమస్య సుబ్బి పెళ్లి తప్పించటం! ఆడవాళ్లకి ఏ ఆలోచనాశక్తి లేదని, చులకనగా వారిని చూసే నాటి సమాజంలో మహిళలను ధైర్యవంతులుగా చిత్రించి మహిళల చరిత్రను పునర్లిఖించారు గురజాడ. సుబ్బమ్మ లేక సుబ్బి ఈ కథకి మూలం. నాటకంలో ఎక్కడా కనిపించదు. వెంకమ్మ - కృష్ణరాయపురం అగ్రహారీ కుడు అగ్నిహోత్రావధాన్ల భార్య. బుచ్చమ్మ- అగ్ని హోత్రావ ధాన్ల పెద్ద కూతురు, వితంతువు. మీనాక్షి - రామచంద్రా పురం అగ్రహారీకుడు లుబ్ధావధాన్ల కుమార్తె, వితంతువు. మధురవాణి%-%విజయనగరానికి చెందిన వేశ్య. పూట కూళ్ళమ్మ విజయనగరంలో పూట కూళ్ళిల్లు నడిపే వితంతువు. వెంకమ్మ అన్నగారు కరటక శాస్త్రి. ఇతడు కృష్ణరాయ పురం అగ్రహారంలో ఉన్న చెల్లెలి ఇంటికి వచ్చినపుడు సుబ్బి పెళ్ళి విషయం తెలుస్తుంది. ఈ సంబంధం ఇష్టంలేనివెంకమ్మ అన్న కరటకశాస్త్రిని ఈ సంబంధం తప్పించమని వేడుకుంటుంది. ఎలాగైనా మేనకోడలు పెళ్లి తప్పించాలని పథకాన్ని రూపొందిస్తాడు అతడు.మధురవాణిది నాటకంలో కీలకమైన పాత్ర. ఆమె వేశ్య. విజయనగరంలో ఉండే మధురవాణి కారణాంతరాల చేత రామచంద్రపురం అగ్రహార నివాసి, ఊరి కరణం రామప్ప పంతులి ఇంటికి చేరుతుంది. సుబ్బితో పెళ్లి ఖాయం చేసు కున్న లుబ్ధావధాన్లు రామచంద్రపుర వాసి. రామప్పపంతులు నయవంచకుడని ఆమె తొంద ర్లోనే కనిపెట్టేసింది. స్వతహాగా ఎదుటివారికి సాయం చెయ్యాలనే సద్బుద్ధి కలి గిన మధురవాణి... లుబ్ధావధాన్ల పెళ్లి రామప్ప పంతులు కుదిర్చాడని తెలిసిన వెంటనే 'ఈ పెళ్లి మాన్పించకపోతే నేను మీతో మాట్లాడను' అంటుంది. ఆ తరువాత అసలు కథ మొదలైంది.కరటకశాస్త్రి తన ప్రణాళిక అమలు చెయ్యటానికి రామప్ప పంతులు ఇంటికి వస్తాడు. అక్కడ మధుర వాణిని చూసి తన మేనకోడలి పెళ్లి తప్పించమని కోరతాడు. ఆమె అంగీకరించి కొన్ని సలహాలు ఇస్తుంది. తన 'కంటె'ని పెళ్లిలో పెళ్లికూతురికి పెట్టటానికి కూడా ఒప్పుకుంటుంది. ఆడవేషంలో ఉన్న కరటకశాస్త్రుల శిష్యుడు మహేష్‌ని ఇచ్చి పెళ్ళి జరిపించి, తద్వారా సుబ్బి పెళ్లి ఆపటంలో మధురవాణి చాకచక్యాన్ని ప్రదర్శించింది. తర్వాత లుబ్ధావధా న్లను పెళ్లి చేసుకున్న మహేష్...మధురవాణి దగ్గరకు వచ్చి ఆమె 'కంటె' ఆమెకి ఇచ్చేస్తాడు. మధురవాణి ఆడపిల్ల వేషంలో ఉన్న మహేష్‌కు దాసరి వేషం వేసి ఊరు దాటిస్తుంది.'కంటె' కోసం రామప్ప పంతుల్ని ఇబ్బంది పెట్టడంతో అతడే హెడ్ కానిస్టేబుల్‌తో లుబ్ధావధాన్ల మీద ఖూనీ కేసు పెట్టిస్తాడు. ఈ వ్యవహారంలో లుబ్ధావధాన్లను కేసునుంచి బయట పడెయ్యడానికి మధురవాణి, సౌజన్యా రావు పంతులు ఇంటికి వెళుతుంది. అదే సమయంలో గిరీశం కూడా ఆ ఇంటికి వస్తాడు. బుచ్చమ్మని లేవదీసుకు పోయిన గిరీశం అంతటితో తృప్తిపడక లుబ్ధావధాన్ల ఆస్తి చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తూ అక్కడికి వచ్చాడు. గిరీశం నిజస్వరూపం తెలుసుకున్న సౌజన్యా రావు పంతులు బుచ్చమ్మను పూనాలో విడోస్ హోమ్‌కు పంపే ఏర్పాట్లు చేస్తాడు. నాటకంలో మీనాక్షి పాత్ర కూడా ముఖ్యమైనదే. ముసలి తండ్రి పెళ్లి కరటకశాస్త్రి శిష్యుడు మహేశంతో జరి పించటంలో సిద్ధాంతికి సంపూర్ణ సహకారం అందిస్తుంది. ఒక రాత్రివేళ రామప్ప పంతులితో తమ ఇంట్లో తండ్రికి దొరికిపోతుంది. తండ్రి బయటికి గెంటేస్తాడు. ఈ చర్యకి మీనాక్షి ఏమీ జంకకుండా "... ఈ జన్మలో ఈ ఇంట్లో అడు గుపెట్టను" అంటూ రామప్ప పంతు లుతో వెళ్లిపోతుంది.ఇక గంపెడు చాకిరీ చేస్తూ నెత్తిన ముసుగేసుకుని జీవి తాన్ని గడుపుతున్న బుచ్చమ్మ ఆలోచనాశక్తి, తెంపరితనం ఉన్న మహిళ. బుచ్చమ్మకి గిరీశం తన కళ్లముందు నిలిపిన రంగుల లోకం... అందరి ముత్తయిదువలలాగ జీవించాలనే ఆశని కల్గించింది. ఇంకో పక్క గిరీశం తన ఈ నిర్ణయం వల్ల ముసలాడితో చెల్లెలి పెళ్లి ఆగిపోతుందని నచ్చ చెప్పాడు. ధైర్యంగా ఆమె గిరీశంతో అగ్ని హోత్రావధాన్ల కళ్లుగప్పి వెళ్లి పోయింది. విజయనగరంలో పూటకూళ్ల ఇల్లు నడుపుకునే పూటకూళ్లమ్మ ఇంట్లో పనీపాటూ చేసు కుంటూ, ఆకతాయిగా తిరిగే మాయలాడు గిరీశం... ఆమెని మోసగించినందుకు అతడిని చీపురు తీసుకుని వెంటబడు తుంది. దానితో కృష్ణరాయ పురం అగ్రహారం వెంకటేశంతో చేరతాడు గిరీశం. లుబ్ధా వధాన్లకి వరసకి తమ్ముడైన గిరీశం: సుబ్బిని పెళ్లి చేసు కోవద్దంటూ లుబ్ధావధాన్లకి అర్థం అయ్యేటట్లు, భయ పెడుతూ ఉత్తరం రాస్తాడు. కాబట్టి సుబ్బి పెళ్లి ఆప ంలో పూటకూళ్లమ్మ కూడా తెలీకుండానే పెద్దసాయం చేసింది. గిరీశం కృష్ణరాయపురం చేరేటట్టు చేసింది.కన్యాశుల్కం నాటకం సుబ్బి కొరకే, సుబ్బికోసమే నడి చింది. చెప్పాలంటే అదృశ్యంగా కథ నడిపింది సుబ్బే. తలా ఒక చెయ్యివేసి దుర్మార్గాన్ని అడ్డుకున్నది మహిళా శక్తి! అదే గురజాడ మహిళలకు చూపిన వెలుగుదారి.

# కష్టాన్నే నమ్ముకోవాలి



హాస్యచతురత.. సమయస్ఫూర్తి అని గూగుల్ చేస్తే సుమ కనకాల అని వస్తుందేమో! అందుకే ఇన్నేళ్లయినా ఆమె యాంకరింగ్‌కి ఆదరణ తగ్గలేదు.. తన పేరుతోనే షోలకు ఫాలోయింగ్‌ని పెంచే స్థాయికి చేరుకుంది.. ఆ తరం నుంచి ఈ తరం దాకా అందరికీ అభిమాన హోస్ట్‌గా మారిపోయింది.. ఇంటర్నేషనల్ విమెన్స్ డే ఉత్సవాన ఆమె గురించి ఆమె మాటల్లోనే.'నేను పుట్టింది కేరళలోని పాలక్కాడ్‌లో. పెరిగింది మాత్రం హైదరాబాద్‌లోనే. అందుకే చిన్నప్పటి నుంచీ తెలుగు తెలుసు. మెట్టుగూడ రైల్వేక్వార్టర్స్‌లో ఉండేవాళ్ళం. తార్నాకలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్లో చదివాను. రైల్వే డిగ్రీ కాలేజ్‌లో గ్రాడ్యుయేషన్ చేశాను. తెలుగులో ఫ్లుయెన్సీ ఉండాలని మా అమ్మగారు పట్టుబట్టడం వల్ల స్కూల్లో తెలుగును సెకండ్ లాంగ్వేజ్‌గా తీసుకున్నాను. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత రైటర్స్, డైరెక్టర్స్ ద్వారా కొంత తెలుగు నేర్చుకున్నాను. తెలుగుమీద నాకు పూర్తి పట్టు రావడంలో నా భర్త రాజీవ్ హెల్ప్ కూడా ఉంది. పుట్టింట్లో ఉన్నప్పుడు మాత్రమే మలయాళం .. మిగతా అంతా తెలుగే!

**దూరదర్శన్ మాత్రమే..**

ఈ ఫీల్డ్‌లోకి చిత్రంగా వచ్చాను. నేను చేసిన ఓ డాన్స్‌ప్రోగ్రామ్ నచ్చి, దూరదర్శన్ సీరియల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఉమామహేశ్వరరావు గారు ఫోన్ చేశారు.. 'ప్రదీప్ గారి డైరెక్షన్‌లోని ఓ సీరియల్‌లో మమ్మల్ని కాస్ట్ చేయాలనుకుంటున్నాం.. మీకు ఇంట్రెస్ట్ ఉందా?' అంటూ! నాకు లేదు కానీ మా పేరెంట్స్ సరదాపడ్డారు. దాంతో ఓకే అన్నాను. అలా తెలుగు టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టాను. అప్పుడు దూరదర్శన్ చానల్ మాత్రమే ఉండేది. అందులో ఎక్కువగా సింగిల్ ఎపిసోడ్సే ఉండేవి. అందుకనే నేను సింగిల్ ఎపిసోడ్స్‌లోనే ఎక్కువగా చేశాను.కొన్ని సినిమా బేస్డ్‌ప్రోగ్రామ్స్‌కి యాంకరింగ్ కూడా చేశాను. శాటిలైట్ చానల్స్ స్టార్ట్ అవగానే పూర్తిగా యాంకరింగ్‌కి షిఫ్ట్ అయిపోయాను. 'అంత్యాక్షరి', 'వన్స్ మోర్' నుంచి 'అవాక్కయ్యారా','స్టార్ మహిళ' లాంటి ఎన్నో షోస్‌ని హోస్ట్ చేశాను. 'స్టార్ మహిళ' నేను మరచిపోలేని షో. దాదాపు 12 సంవత్సరాలపాటు అయిదు వేల షోస్ చేసి లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాను. ఆ షోతో ఎంతో మంది మహిళలు తమ వ్యక్తిత్వాలతో నన్ను ఇన్‌స్పైర్ చేశారు. సొంత మనిషిలా ఆదరించారు. అవకాశముంటే మళ్లీ ఆ షో చేయాలనుకుంటున్నాను. తెలుగువారితో ఆ అనుబంధం రోజురోజుకీ బలపడుతోంది. జీన్స్, క్యాష్.. ఇప్పుడు 'సుమ అడ్డా'ప్రోగ్రామ్స్‌కి దొరుకుతున్న ఆదరణే అందుకు సాక్ష్యం.

**ఇప్పుడు..**

నా యూట్యూబ్ చానల్‌లో 'చాట్ షో'ని స్టార్ట్ చేశాను. అలాగే 'షెఫ్ మంత్ర' అనే కొత్త షో కూడా మొదలైంది. 'ప్రేమంటే' అనే ఒక సినిమాలో కీ రోల్ చేస్తున్నాను. దేవాలయాల మీద 'అవర్ టెంపుల్స్' అనే సిరీస్ చేయాలి అనుకుంటున్నాను. టాలెంట్‌కి ఆకాశమే హద్దు. ఒక రీల్ షూట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చాలు.. వైరల్ అయిపోవచ్చు. ఫోన్లలో రీల్స్‌తో ఎంటర్‌టైన్ అవుతున్న కాలం ఇది. కాబట్టి అందులో కూడా నా ఎంటర్‌టైన్‌మెంట్ పోర్షన్‌ను అందిస్తున్నాను. లీజర్‌టైమ్ దొరికితే.. వెబ్ సిరీస్, మూవీస్ చూస్తాను.నాకు అత్యంత మెమరబుల్ మూమెంట్ నా పిల్లలే! ప్రొఫెషన్‌కి సంబంధించి అయితే .. నంది అవార్డ్ తీసుకోవడం! సామాజిక బాధ్యతనూ పంచుకునేందుకు మహిళల ఆరోగ్యం, సాధికారత, అలాగే ట్రాఫికింగ్ నుంచి బయటపడ్డ అమ్మాయిల స్వావలంబన, పిల్లల ఆరోగ్యం గురించి పనిచేసే 'ఫెస్టివల్స్ ఫర్ జాయ్' అనే ఎన్‌జీవోను మూడేళ్ల కిందట స్టార్ట్ చేశాను. భవిష్యత్‌లో మరికొన్నిప్రాజెక్ట్స్ చేపట్టాలని ప్లాన్ చేస్తున్నాం. నేను నమ్మేదొక్కటే.. కష్టాన్ని నమ్ముకుంటే అవకాశాల తలుపులు తెరుచుకుంటాయి. అప్పుడు అందరూ అందరికీ ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తారు' అంటూ ముగించారు సుమ కనకాల.

**బహుభాషలతో ప్రయోజనం**

యాంకరింగ్ పర్సనల్ క్యారెక్టర్‌కి ప్రతిబింబం లాంటిది. ఈ విషయంలో నాకున్న జోవియల్ నేచర్, సమయస్ఫూర్తి చాలా హెల్ప్ అయ్యాయి. దాంతోపాటు నాకు బహుభాషలు తెలిసుండటమూ ప్లస్ పాయింట్ అయింది. మాతృభాష మలయాళం అవడం, తమిళ్, హిందీ కూడా వచ్చి ఉండటం, ఇంగ్లిష్ లో ఫ్లుయెన్సీ వల్ల.. ఏవైనా అవార్డ్ ఫంక్షన్స్‌కి రెండు, మూడు భాషల వాళ్ళు వచ్చినప్పుడు కమ్యూనికేట్ చేయడం, వాళ్ల సినిమాల గురించి మాట్లాడటం చాలా ఈజీ అయిపోతోంది.ప్రొఫెషన్‌లో ఎదురయ్యే సవాళ్ళను సమయస్ఫూర్తితోనే నెగ్గుకొస్తాను. నావి ఎక్కువగా లైవ్ షోసే కాబట్టి ఎడిటింగ్‌కి స్కోప్ ఉండదు. నాకు నేనే ఎడిటర్‌గా వ్యవహరించుకోవాలి. ఆచితూచి మాట్లాడాలి. నేను నటించిన సీరియల్స్, సినిమాలు నాకు చాలా నేర్పించాయి. ఈప్రొఫెషన్‌కు చక్కటి బాట వేశాయి. మా అత్తగారివైపు అందరూ ఇదే ఫీల్డ్‌కు చెందిన వాళ్లవడం నాకు కలిసొచ్చింది. వర్క్, లైఫ్ బ్యాలెన్స్ సాధ్యమైంది. మా ఇంట్లో నా షోస్‌కు బిగ్గెస్ట్ ఫ్యాన్స్.. మా అత్తగారు, మా అమ్మగారు.

# సృష్టికి మూలం ఆమె..! కనీసం ఈ రోజున



అంతర్జాతీయ మహిళా దినోత్సవం మూలాలు 20వ శతాబ్దం ప్రారంభంలో గుర్తించారు. 1900 సంవత్సరం ప్రారంభ కాలంలో కార్మిక ఉద్యమాలు, సోషలిస్ట్ క్రియాశీలత ముఖ్యమైన పాత్ర పోషించాయి . అమెరికాలో సోషలిస్ట్ పార్టీ ఫిబ్రవరి 28, 1909న జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించింది.1910లో కాపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ మహిళల సమావేశంలో " క్లారా జెట్‌కిన్ " అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆలోచనను ప్రతిపాదించారు. 1911లో తొలి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 19న అనేక యూరోపియన్ దేశాలలో నిర్వహించారు. 1917 సంవత్సరం ఫిబ్రవరి 23 న, రష్యా లో మహిళలు " ఆహారం, శాంతి" ( బ్రెడ్ అండ్ పీస్ ) కోసం సమ్మెకు వెళ్ళారు.రష్యన్ విప్లవానికి దోహదపడిన ఈ సంఘటన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మారింది. అలా ఏటా మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించారు. భారతదేశంలో మహిళా సామాజిక సంస్కర్తలు సావిత్రిబాయి పూలే , దుర్గాబాయి దేశ్ ముఖ్ లు సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా చురుకుగా ప్రచారం చేసారు. మహిళల విద్య , బాల్య వివాహలు నిరోధించడం, వితంతువులకు ఆశ్రయం, అట్టడుగు వర్గాలను శక్తిమంతం చేయడానికి పనిచేసారు. ఐక్యరాజ్యసమితి 1975 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించింది. దీన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించేలా ప్రోత్సహించింది. ఈ దినోత్సవం మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి, వారి హక్కుల కోసం పోరాడటానికి సమాజంలో నాయకత్వ పాత్రలను చేపట్టడానికి ప్రేరణ, ప్రోత్సాహాన్ని అందించింది.

**దేశాల వారిగా మహిళల శాతం..**

ఇవాళ ప్రపంచ జనాభా 810 కోట్లు . ప్రపంచ జనాభా లో 50.30% పురుషులు , 49. 70% మహిళలు. హాంకాంగ్ లో 54. 92 % , లాట్వియాలో 54% , రష్యా లో 54.3%, ఉక్రెయిన్ లో 54% , లిథువేనియా లో 54% మంది చొప్పున ఆయా దేశ జనాభాలో మహిళలు ఉన్నారు.ఖతార్ లో 28.48% , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో 30.9% , ఒమన్ లో 35.8% , బహ్రెయిన్ లో 38% , సౌదీ అరేబియా లో 43.2% మంది మహిళా జనాభా ఉంది. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, ఐస్లాండ్, నార్వే, స్వీడన్ వంటి దేశాలు లింగ సమానత్వానికి ప్రసిద్ధి చెందాయి.

**ఈ దేశాలలో మహిళకు సమాన అవకాశాలు..**

ఇక్కడ మహిళలకు ఉద్యోగ అవకాశాలు, వేతన సమానత్వం ఎక్కువగా ఉంటాయి. కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలు కూడా మహిళలకు అనుకూలమైన కార్యాలయ వాతావ రణాన్ని, ప్రభుత్వ మద్దతును అందిస్తున్నాయి. భారతదేశంలో మహిళ లకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, లింగ వివక్ష , వేతన అసమానతలు ఇంకా ఎక్కువగా ఉన్నాయి. ఐటీ, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, స్వయం ఉపాధి వంటి రంగాలలో మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి.

**ఈ దినోత్సవం ప్రాముఖ్యత..**

భారతదేశంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" అనేక ముఖ్యమైన పాత్రలను పోషిస్తున్నది. అవేంటంటే.మహిళా సాధికారతను ప్రోత్సహించడానికి, వారి హక్కులు సమానత్వం గురించి అవగాహన పెంచడానికి ఒక వేదికగా పనిచేస్తుంది.సైన్స్, రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళలు వంటి వివిధ రంగాలలో మహిళల విజయాలను గుర్తించడానికి ఉపయోగపడుతోంది.లింగ సమానత్వం , మహిళలపై హింసను అంతం చేయడం, సమాజంలో వారి సమాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి సమస్యలపై దృష్టి సారించడానికి ఇది ఒక అవకాశం.నాయకత్వ పాత్ర పై , విద్య, వాణిజ్య , ఉద్యోగ , ఆరోగ్య, ఉపాధి , ఆర్థిక స్థిరత్వంలో మహిళలను ప్రేరేపించడం, మహిళా సాధికారతను ప్రోత్సహించడం మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింస, లైంగిక వేధింపులు మహిళలకు సరిపోని ఆరోగ్య సంరక్షణ , మెరుగైన పని వాతావరణం వంటి సవాళ్ల గురించి ప్రభుత్వం, దృష్టికి తీసుకురావడం ఈ మహిళా దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం.బీజింగ్ డిక్లరేషన్ ప్రకారం ఐక్యరాజ్య సమితి ఈ మహిళా దినోత్సవం 2025ను మహిళలు-బాలికలకు అందరికీ హక్కులు, సమానత్వం, సాధికారత వంటి అంశాల మార్పుకు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శక్తిమం?తమైన వేదికగా నిలవాలి ఆకాంక్షిస్తుంది.ఇక ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు. మహిళల పురోగతికి ఉపయోగపడే వ్యూహాలు, వనరులు, చొరవలను గుర్తించి.. వాటిని విస్తృతంగా,వేగంగా అమలు చేయాలనే ఉద్దేశాన్ని ఇది చెబుతోంది. చివరగా ఈ దినోత్సవం రోజున ఉభయ తెలుగు రాష్ట్రా లలో ప్రభుత్వం ఆర్థిక స్వావలంబన కోసం వివిధ పథ కాలను అంది స్తోంది. ఇక కార్పొరేట్లు, స్వచ్ఛంద సంస్థలు,యాజమాన్యాలు మహిళా దినోత్సవం సందర్భంగా అనేక చర్చలు , గోష్టులు, ఆటలు, పాటలు, ఆరోగ్య శిబిరాలు, ప్రతిభ చూపిన మహిళలుకు సన్మాన కార్యక్ర మాలు పెద్ద ఎత్తున నిర్వహి స్తున్నాయి. సృష్టికి మూలం అయిన స్త్రీమూర్తులందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు.

## మేము సైతం..!
## ఆటల్లో సత్తా చాటుతున్న నారీమణులు



ఒకప్పుడు క్రీడల్లో మహిళల ప్రాతినిధ్యం నామమాత్రం. ఇప్పుడు సీన్ మారింది. ప్రాతినిధ్యం స్థాయి నుంచి ఎదిగి ఏకంగా దేశానికి పతకాలు అందించే స్థాయికి మన మహిళా క్రీడాకారిణులు చేరుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా... ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే... మరోవైపు ప్రతికూలతలనూ అధిగమిస్తూ అత్యున్నత శిఖరానికి చేరుకుంటున్నారు. నిరంతర శ్రమ, సడలని విశ్వాసం, సాధించాలనే సంకల్పం ఉంటే తమకు తిరుగులేదని నిరూపిస్తున్నారు. తమ ప్రతిభాపాటవాల ద్వారా భావితరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు... వారిలో కొందరి గురించి.

నూషిన్ అల్ ఖదీర్.మంచి ప్లేయర్ మంచి కోచ్ కూడా కాగలరని నిరూపించారు నూషిన్ అల్ ఖదీర్. 44 ఏళ్ల నూషిన్ గత నెలలో మలేసియాలో జరిగిన అండర్%-%19 మహిళల టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరించారు. 2023లోనూ తొలిసారి జరిగిన అండర్%-%19 మహిళల టి20 ప్రపంచకప్‌లో నూషిన్ శిక్షణలోనే టీమిండియా జగజ్జేతగా అవతరించింది.కర్ణాటకలోని గుల్బర్గాలో జన్మించి, ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన నూషిన్ 2002 నుంచి 2012 వరకు భారత సీనియర్ మహిళల క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 5 టెస్టులు, 78 వన్డేలు, రెండు టి20 మ్యాచ్‌ల్లో భారత్ తరపున బరిలోకి దిగింది. 2005లో ఆటకు వీడ్కోలు చె?్పక నూషిన్ కోచింగ్ వైపు వచ్చింది. నూషిన్ శిక్షణలో భారత టీనేజ్ క్రికెటర్లు వరుసగా రెండు టి20 ప్రపంచకప్‌లలో విజేతగా నిలిచి ఔరా అనిపించారు.

**కోనేరు హంపి...**

రెండున్నర దశాబ్దాలుగా భారత మహిళల చెస్‌కు ముఖచిత్రంగా వెలుగుతూ ఎన్నో గొప్ప విజయాలు సాధించింది విజయవాడకు చెందిన 37 ఏళ్ల హంపి.
రెండుసార్లు ప్రపంచ మహిళల ర్యాపిడ్ చెస్ చాంపియన్‌గా నిలిచి ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది.
2019లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించింది. మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్‌లలో పతకాలు గెలవడం అలవాటు చేసుకున్న హంపి 2024 డిసెంబర్‌లో కజకిస్తాన్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌లో రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది. ఓఎన్‌జీసీలో చీఫ్ మేనేజర్ అయిన హంపి క్లాసిక్ ఫార్మాట్‌లో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ సాధించడమే లక్ష్యం అంటోంది.

**జ్యోతి సురేఖ**

భారత మహిళల ఆర్చరీ కాంపౌండ్ విభాగంలో తిరుగులేని ప్లేయర్ వెన్నం జ్యోతి సురేఖ. విజయవాడకు చెందిన 28 ఏళ్ల జ్యోతి సురేఖ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో రెండో ర్యాంక్‌లో ఉంది. 14 ఏళ్లుగా అంతర్జాతీయస్థాయిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జ్యోతి సురేఖ 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో మూడు స్వర్ణ పతకాలు సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి సురేఖ ఆసియా క్రీడలు, ప్రపంచ చాంపియన్‌షిప్, ప్రపంచకప్ టోర్నీలలో కలిపి 50 పతకాలు సాధించింది.

**జ్యోతి యర్రాజీ**

పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు ఇచ్చిన సలహాతో అథ్లెటిక్స్ లో అడుగు పెట్టి.. అచిరకాలంలోనే అంతర్జాతీయ అథ్లెటిక్స్‌లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది వైజాగ్‌కు చెందిన జ్యోతి యర్రాజీ. 100 మీటర్లు, 60 మీటర్ల హర్డిల్స్‌లో జాతీయ రికార్డులు లిఖించుకున్న జ్యోతి యర్రాజీ 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. ఒలింపిక్స్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌లో భారత్ తరపున పోటీపడ్డ తొలి మహిళా అథ్లెట్‌గా జ్యోతి గుర్తింపు పొందింది. అదే ఏడాది జరిగిన ఆసియా క్రీడల్లో ఆమెకు కాంస్య పతకం లభించింది. దక్షిణ మధ్య రైల్వేలో జూనియర్ క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి వరుసగా మూడుసార్లు జాతీయ క్రీడల్లో 100 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణ పతకాలు సాధించింది. 2024 సంవత్సరానికి కేంద్రం నుంచి జ్యోతికి 'అర్జున అవార్డు' లభించింది.

**గుగులోత్ సౌమ్య...**

జట్టు క్రీడ ఫుట్‌బాల్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలంటే విశేష ప్రతిభ ఉండాల్సిందే. ఆ నైపుణ్యాన్ని సొంతం చేసుకొని భారత సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టులో ఫార్వర్డ్‌గా రాణిస్తోంది గుగులోత్ సౌమ్య. నిజామాబాద్ జిల్లాకు చెందిన 23 ఏళ్ల సౌమ్య అండర్%-%14, అండర్%-%16, అండర్%-%19 విభాగాల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ప్రస్తుతం దేశవాళీ మహిళల ఫుట్‌బాల్ లీగ్‌లో విఖ్యాత ఈస్ట్ బెంగాల్ క్లబ్ జట్టుకు ఆడుతున్న సౌమ్య ఇటీవలే షార్జాలో జరిగిన పింక్ లేడీస్ కప్ నాలుగు దేశాల అంతర్జాతీయ టోర్నీలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది.

**ఆకుల శ్రీజ**

టేబుల్ టెన్నిస్‌లో భారత నంబర్‌వన్ ర్యాంకర్ ఆకుల శ్రీజ 2024 పారిస్ ఒలింపిక్స్ లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. గత ఏడాది కజకిస్తాన్‌లో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లో టీమ్ విభాగంలో కాంస్య పతకం నెగ్గిన 26 ఏళ్ల శ్రీజ... వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) సర్క్యూట్‌లో కంటెండర్ స్థాయి టోర్నీలో టైటిల్ నెగ్గిన తొలి భారతీయ ప్లేయర్‌గా గుర్తింపు పొందింది. గత ఏడాది జూన్‌లో నైజీరియాలో జరిగిన లాగోస్ ఓపెన్ కంటెండర్ టోర్నీలో ఆమె విజేతగా నిలిచింది. గతేడాది జరిగిన ప్రపంచ టీమ్ చాంపియన్‌షిప్ లీగ్ మ్యాచ్‌లో చైనాకు చెందిన ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ యిడిపై సంచలన విజయం సాధించింది. 2022లో కేంద్ర ప్రభుత్వం నుంచి 'అర్జున అవార్డు' అందుకుంది.


తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 09 - 03 - 2025

## నీతా అంబానీకి అరుదైన గౌరవం



రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ నీతా అంబానీకి అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. ఆమె దార్శనిక నాయకత్వం, సమాజానికి చేసిన అసాధారణ సేవకు గుర్తింపుగా మసాచుసెట్స్ విశిష్ట గవర్నర్ ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేసింది. మసాచుసెట్స్ గవర్నర్ మౌరా హీలే చేతుల మీదుగా నీతా అంబానీ ఈ ప్రశస్తిని అందుకున్నారు.మసాచుసెట్స్ విశిష్ట గవర్నర్ ప్రశంసాపత్రం గురించి తెలియజేస్తూ భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, మహిళా సాధికారత వంటి వివిధ రంగాలలో నీతా అంబానీ గణనీయమైన ప్రభావాన్ని చూపారంటూ రిలయన్స్ ఫౌండేషన్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా తెలిపింది."మా వ్యవస్థాపక చైర్‌పర్సన్ నీతా అంబానీని దార్శనిక నాయకురాలిగా, వితరణశీలిగా, అసలైన గ్లోబల్ గేమ్‌ఛేంజర్‌గా గుర్తిస్తూ మసాచుసెట్స్ గవర్నర్ మౌరా హీలే ప్రతిష్టాత్మక గవర్నర్ ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారు" అని రిలయన్స్ ఫౌండేషన్ పోస్ట్‌లో వివరించింది.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో నీతా అంబానీ చేతితో నేసిన అద్భుతమైన శికార్గా బనారసి చీర ధరించి పాల్గొన్నారు. భారతీయ కళా నైపుణ్యానికి ఉదాహరణగా నిలిచే ఈ చీర అధునాతన కద్వా నేత నైపుణ్యం, సాంప్రదాయ కోన్యా హంగులను సంతరించుకుంది. నీతా అంబానీ ఈ చీరను ధరించడం ద్వారా భారతదేశ కళాత్మక వారసత్వ వైభవాన్ని మరోసారి అంతర్జాతీయంగా చాటారు.

## జీతాల పెంపుపై టీసీఎస్ ప్రకటన : ఈ సారి ఎంతంటే





టెక్ పరిశ్రమలో కొంత కాలంగా అనిశ్చితి పరిస్థితులు నెలకొన్నాయి. దిగ్గజ కంపెనీలు సైతం తమ ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. ఈ తరుణంలో భారతదేశంలో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' కొత్తగా ఉద్యోగులను నియమించుకోవడం మాత్రమే కాకుండా.. వేతనాల పెంపుకు సంబంధించి కూడా ఒక కీలక ప్రకటన చేసింది.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వేతనాల పెంపుకు సంబంధించిన లెటర్లను.. మార్చి చివరి నాటికి ఉద్యోగులకు అందించనుంది. ఏప్రిల్ నుంచి పెరిగిన జీతాలతో.. చెల్లింపులు మొదలవుతాయి. అయితే వేతన పెంపు 4 శాతం నుంచి 8 శాతం వరకు ఉండే అవకాశం ఉందని అంచనా.వేతనాలు 2023-24 ఆర్థిక సంవత్సరం 7.9 శాతం, 2022-23లో 10.5 శాతం పెరిగాయి. అయితే ఈ సారి మాత్రం ఎంత పెరుగుతుంది అనే విషయం అధికారికంగా వెల్లడి కాలేదు. అక్టోబర్ - డిసెంబర్ కాలానికి ఫిబ్రవరిలో కంపెనీ విడుదల చేసిన త్రైమాసిక వేరియబుల్ పే తర్వాత.. దానికి అర్హతగల ఉద్యోగులకు వస్తుంది. సీనియర్ స్థాయి ఉద్యోగులు 20 శాతం నుంచి 40 శాతం వరకు తక్కువ చెల్లింపులను పొందుతూనే ఉన్నారు.టీసీఎస్ కంపెనీలో గ్రేడ్స్ వరకు వివిధ కేటగిరీలలో ఉద్యోగులు ఉన్నారు.ఉన్న ఉద్యోగులు, ఆపైన బ్యాండ్‌లో ఉన్న వారిని సీనియర్ కేటగిరీగా పరిగణిస్తారు. ఇటీవల విడుదల చేసిన వేరియబుల్ పేలో 70 శాతం మంది ఉద్యోగులు 100 శాతం అందుకున్నట్లు తెలుస్తోంది. దీని వల్ల సీ3, కింది స్థాయిలో ఉన్న వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరినట్లు తెలుస్తోంది.

## తొమ్మిది సెషన్‌ల నుంచి నష్టాలే



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. దాంతో సూచీలు వరుసగా తొమ్మిది సెషన్‌లుగా నష్టాల్లో ట్రేడవుతున్నట్లు తెలుస్తుంది. ఉదయం 9:30 సమయానికి నిఫ్టీ103 పాయింట్లు నష్టపోయి 22,835కు చేరింది. సెన్సెక్స్ 309 పాయింట్లు దిగజారి 75,621 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 106.67 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్‌ఆయిల్ బ్యారెల్ ధర 74.81 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.47 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాలతో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.01 శాతం నష్టపోయింది. నాస్‌డాక్ 0.41 శాతం పెరిగింది.డిసెంబర్ త్రైమాసికం ఫలితాలు ముగిసిపోయాయి. డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలతో నెలకొన్న అనిశ్చితుల మధ్య చోటుచేసుకునే అంతర్జాతీయ పరిణామాలపైకి ఇన్వెస్టర్ల దృష్టి మళ్లొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటికి అదనంగా డాలర్‌తో రూపాయి తీరు, బ్రెండ్ క్రూడ్ ధరలు సైతం ప్రభావం చూపించొచ్చని భావిస్తున్నారు. విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల తీరు, కరెన్సీ మారకంపై మార్కెట్ దృష్టి సారించొచ్చని అభిప్రాయపడ్డారు. దేశీయంగా ఎలాంటి ముఖ్యమైన సంకేతాలు లేకపోవడంతో అంతర్జాతీయ పరిణామాలు దేశీయ మార్కెట్ తీరును నిర్ణయించొచ్చని చెబుతున్నారు.

## ఈ వారం 2 ఐపీవోలు.. 10 లిస్టింగ్‌లు




ఈ వారం రెండు కొత్త ఐపీవోలు ప్రారంభం కానుండగా, మెయిన్‌బోర్డ్, ఎస్ఎంఈ విభాగంలో కలిపి 10 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్ట్ కానున్నాయి. మెయిన్ బోర్డ్‌లో 17న అజాక్స్ ఇంజనీరింగ్, 19న హెక్సావేర్ టెక్నాలజీస్, 21న క్వాలిటీ పవర్ లిస్ట్ కానున్నాయి. ఎస్ఎంఈ కంపెనీ హెచ్‌పీ టెలికామ్ ఐపీవో 20న ప్రారంభం కానుంది. ఒక్కో షేరు ధర రూ.108. ప్రమోటర్లే 34.28 కోట్ల షేర్లను ఆఫర్ చేస్తున్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, యూపీ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో యాపిల్ ఉత్పత్తులను ఈ సంస్థ పంపిణీ చేస్తుంటుంది. సివిల్ కన్‌స్ట్రక్షన్ కార్యకలాపాల్లోని బీజాసాన్ ఎక్స్‌ప్లోటెక్ అనే మరో ఎస్ఎంఈ ఐపీవో 21న మొదలు కానుంది. 34.24 లక్షల తాజా ఈక్విటీ షేర్ల జారీ రూపంలో కంపెనీ రూ.60 కోట్లు సమీకరించాలనుకుంటోంది.

# ఆర్బిట్రేజ్ ఫండ్స్‌తో మెరుగైన రాబడులు




వేగంగా మారిపోయే పెట్టుబడుల ప్రపంచంలో సాధారణంగా మనం ఊహించని సందర్భాల్లో అవకాశాలు వస్తుంటాయి. ధరలపరంగా ఉండే వ్యత్యాసాలను ఉపయోగించుకుని, లబ్ధిని పొందే వ్యూహమే ఆర్బిట్రేజ్. మార్కెట్లో ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని, మెరుగైన రాబడులను అందించే లక్ష్యంతో ఏర్పడ్డ కొత్త తరహా మ్యుచువల్ ఫండ్సే 'ఆర్బిట్రేజ్ ఫండ్స్'. వీటితో ఇన్వెస్టర్లకు ప్రయోజనం ఏమిటి, ఇవి ప్రాచుర్యంలోకి పొందడం వెనుక కారణాలేంటి, ప్రస్తుతం భారత మార్కెట్లో నెలకొన్న పరిస్థితుల్లో ఆదరణ ఎందుకు పెరుగుతోంది అనే ప్రశ్నలన్నింటికీ సమాధానం తెలుసుకునేందుకు ఒకసారి ఆర్బిట్రేజ్ ఫండ్స్ కాన్సెప్ట్, పని తీరు, సామర్థ్యాల గురించి తెలుసుకుందాం.

**ఆర్బిట్రేజ్ ఫండ్స్ ఇలా..**

'అ' అనే కంపెనీ ఈక్విటీ షేర్లు, క్యాష్ మార్కెట్లో రూ.100 వద్ద, ఫ్యూచర్ మార్కెట్లో రూ.102 వద్ద (ధర ప్రీమియంలో వ్యత్యాసాల వల్ల) ట్రేడవుతున్నాయనుకుందాం. ఫండ్ మేనేజరు 'అ' కంపెనీ షేర్లను క్యాష్ మార్కెట్లో రూ.100కు కొని, వాటిని ఫ్యూచర్స్ మార్కెట్లో రూ.102కు అమ్మాలని అనుకున్నారనుకుందాం. సాధారణంగా నెలాఖరున, ఫ్యూచర్ కాంట్రాక్టు ఎక్స్‌పైర్ అయిపోయే సమయానికి క్యాష్ మార్కెట్, అటు ఫ్యూచర్స్ మార్కెట్ ధరలు ఒకే స్థాయికి సర్దుబాటు అవుతాయి. అప్పుడు ఫండ్ మేనేజరు తన ట్రేడింగ్ లావాదేవీని రివర్స్ చేసి, రెండు ధరల మధ్య వ్యత్యాసమైన రూ.2 మొత్తాన్ని రాబడిగా పొందుతారు.

స్టాక్స్, డెరివేటివ్స్ మార్కెట్లలో ఇలాంటి వ్యూహాన్ని అమలు చేసే మ్యుచువల్ ఫండ్స్‌ను ఆర్బిట్రేజ్ ఫండ్స్‌గా పరిగణిస్తారు. మరింత సరళంగా చెప్పాలంటే ఒక అసెట్ స్పాట్ ధర (స్టాక్ మార్కెట్లో), దాని ఫ్యూచర్ ధర (డెరివేటివ్స్ మార్కెట్లో) మధ్య ఉండే వ్యత్యాసాన్ని ఉపయోగించుకుని ఈ ఫండ్స్ లబ్ధిని పొందుతాయి. అల్గోరిథమ్‌లు, నిపుణులైన ఫండ్ మేనేజర్ల సహాయంతో స్పాట్, ఫ్యూచర్స్ మార్కెట్లలో ధరల వ్యత్యాసాన్ని ఈ ఫండ్స్ నిరంతరం పరిశీలిస్తూ ఉంటాయి. అయితే, అవకాశాలు క్షణాల్లో ఆవిరైపోతాయి కాబట్టి, ఈ వ్యూహాన్ని అమలు చేయడమనేది చెప్పినంత సులువైన వ్యవహారం కాదు. ధరపరంగా వ్యత్యాసం చాలా తక్కువ పర్సెంటేజీ పాయింట్లలోనే ఉండొచ్చు, కానీ మార్కెట్లోని మిగతా వారు కూడా ఆ అవకాశాన్ని గుర్తించే ఆస్కారం ఉంది, కాబట్టి ఆ వ్యత్యాసం చాలా వేగంగా మాయమైపోవచ్చు. కనుక మిగతావారికన్నా వేగంగా స్పందించాల్సి ఉంటుంది.

**ఆర్బిట్రేజ్ ఫండ్స్ ఆకర్షణీయం**

ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) సెగ్మెంట్‌ను ప్రోత్సహించే విధంగా సెబీ ఇటీవలే కొన్ని చర్యలు ప్రకటించింది. 2024 నవంబర్ 29 నుంచి అదనంగా 45 సెక్యూరిటీల్లో ఎఫ్అండ్‌వో కాంట్రాక్టులను అనుమతించింది. అలాగే, మార్కెట్ వృద్ధికి అనుగుణంగా ఉండేలా 2024 నవంబర్ 20 నుంచి ఇండెక్స్ డెరివేటివ్స్ కాంట్రాక్టు సైజును రూ.15 లక్షలకు పెంచింది. ఈ చర్యలన్నీ, దేశీయంగా డెరివేటివ్స్ మార్కెట్‌ను విస్తరించేందుకు, వైవిధ్యభరితంగా మార్చేందుకు, మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు, రిటైల్ ఇన్వెస్టర్లు మరింతగా పాలుపంచుకునేలా ప్రోత్సహించేందుకు దోహద పడతాయి. కొత్త ఫ్యూచర్స్ అందుబాటులోకి రావడం వల్ల ఫండ్లు వివిధ రంగాలు, కంపెనీలు, మార్కెట్ క్యాప్‌లవ్యాప్తంగా తమ వ్యూహాలను మరింత వైవిధ్యంగా అమలు చేసేందుకు ఆస్కారం ఉంటుంది.

**పెట్టుబడులతో ప్రయోజనాలు**

మిగతావాటితో పోలిస్తే తక్కువ రిస్క్ మార్కెట్ గమనంతో పట్టింపు లేకుండా ఈ విధానం చాలా సింపుల్‌గా ఉంటుంది. మార్కెట్లో స్ప్రెడ్లను గుర్తించి, తదుపరి ఎక్స్‌పైరీ వరకు 'లాకిన్' చేయడంపైనే ఫండ్ దృష్టి పెడుతుంది.

**ఒడిదుడుకుల మార్కెట్లలో అనుకూలం :** మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నప్పుడు రాబడులను అంచనా వేయడమనేది చాలా మటుకు మ్యుచువల్ ఫండ్ స్కీములకు కష్టమైన వ్యవహారంగా ఉంటుంది. మరోవైపు, మార్కెట్లు స్థిరంగా ఉన్నప్పుడైనా, ఒడిదుడుకుల్లో ఉన్నప్పుడైనా తక్కువ రిస్క్?తో కూడుకున్న వ్యూహాలుగా ఆర్బిట్రేజ్ ఫండ్లు మెరుగ్గా రాణించగలుగుతాయి. మార్కెట్ ఒడిదుడుకుల్లో షేర్ల ధరలు గణనీయంగా హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి కాబట్టి, వివిధ మార్కెట్లలో వాటిని అప్పటికప్పుడు కొని అమ్మేయడం ద్వారా, ఆ పరిస్థితిని ఆర్బిట్రేజ్ ఫండ్స్ తమకు అనువైనదిగా మార్చుకుంటాయి.

**పన్ను ప్రయోజనాలు :** ఈ ఫండ్స్ స్వభావరీత్యా హైబ్రిడ్ ఫండ్సే అయినప్పటికీ ఈక్విటీ ట్యాక్సేషన్‌కి అర్హత ఉంటుంది. ఫండ్ మొత్తం అసెట్స్‌లో కనీసం 65 శాతాన్ని ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడమే ఇందుకు కారణం. ఆర్బిట్రేజ్ ఫండ్‌ను ఏడాదికన్నా ఎక్కువ కాలం అట్టే పెట్టుకుంటే దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ) కింద 12.5 శాతం పన్ను రేటే వర్తిస్తుంది (రూ. 1.25 లక్షల మినహాయింపునకు లోబడి). పన్ను ఆదా చేస్తూ, స్థిరమైన రాబడులను అందించే సాధనాలను కోరుకునే ఇన్వెస్టర్లకు, ఆర్బిట్రేజ్ ఫండ్‌లు ఆకర్షణీయమైన ఆప్షన్‌గా ఉండగలవు.మార్కెట్లో ఒడిదుడు కులను అవకాశాలుగా మల్చుకునే అధునాతన వ్యూహాలతో ఆర్బిట్రేజ్ ఫండ్స్ పనిచేస్తాయి. హెచ్చుతగ్గులు, లిక్విడిటీ, నియంత్రణపరంగా స్థిరత్వం నెలకొన్న భారత మార్కెట్లో, పెట్టుబడిని కాపాడుకుంటూ స్థిరమైన వృద్ధి కోరుకునే ఇన్వెస్టర్లకు ఈ ఫండ్‌లు ఆకర్షణీ యమైన ఆప్షన్. మార్కెట్ ఒడిదుడుకుల నుంచి రక్షణ కోసం హెడ్జింగ్ కోరుకునే ఇన్వెస్టర్లు, ఆర్బిట్రేజ్ ఫండ్‌లను తప్పక పరిశీలించవచ్చు.

# అంకెలు మారాయి కానీ.. ప్రశ్న మారలేదు




మూడు బడ్జెట్ల నుంచి ఇదే ప్రశ్న.. పాత పన్ను విధానమా? కొత్త పన్ను విధానమా? ఏది మంచిది. ఏది ఎక్కువ ఉపయోగకరం. ఏది ఎవరికి ఎక్కువ ప్రయోజనకరం. ఏది మంచిదని ప్రశ్నించే బదులు ఏది ఉపయోగం అనేది సరైన ప్రశ్న. మళ్లీ పాత ప్రశ్నే. ఇరవై ఏళ్లు లేదా అంతకన్నా ముందు నుంచి అస్సెస్సీలతో సేవింగ్స్ చేయించి, అలా చేసినందుకు ఆ మేరకు మినహాయింపును ఇస్తూ వచ్చేవారు. ఏయే సెక్షన్ల ప్రకారం సేవ్ చేస్తే మినహాయింపు వస్తుంది.. అని ఆలోచించి అడుగేసేవాళ్లు.ఉద్యోగస్తులకు కంపల్సరీగా పీఎఫ్ తప్పదు. అంతేకాకుండా, ట్యాక్స్ విధానంలో 'మినహాయింపు'ను అతిగా వాడారు. డిపాజిట్ చేస్తే మినహాయింపు, విత్‌డ్రా చేస్తే మినహాయింపు, దాని మీద వడ్డీకి కూడా మినహాయింపు. సంక్షేమం అనుకోండి, పొదుపు అనుకోండి, అలవాటు అనుకోండి, ఆకర్షణీయం అనుకోండి.. పీఎఫ్‌ను అతిగా ఆశ్రయించారు. ఇలాగే ఎన్నో పథకాలు. 80సీని ప్రోత్సహిస్తూ ఇరవై పైచిలుకు పథకాలను ప్రవేశపెట్టారు. లిమిట్‌ని పెంచుతూ, 10 సంవత్సరాల పాటు రూ.1,50,000 గరిష్ట పరిమితిగా ఉంచారు. ప్రతి సంవత్సరం ఆ రూ.1,50,000 పరిమితి పెరుగుతుందని అందరూ ఎదురుచూస్తూ వచ్చారు. కానీ నిరాశే. ఎటువంటి మార్పూ లేదు. కనీసం ద్రవ్యోల్బణానికి అనుగుణంగా కూడా మార్పులు తేలేదు. ఇది. అన్యాయమే. అలాగే ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా ఇచ్చే వెసులుబాటైన స్టాండర్డ్ డిడక్షన్ మినహాయింపులో పెంపుదల.. రద్దు.. పునరుద్ధరణ .. పెంపుదల ఇలా మార్పులు తెచ్చారు. ఈ మినహాయింపుని అలాగే కొనసాగిస్తూ ద్రవ్యోల్బణానికి అనుగుణంగా మారిస్తే బాగుండేది. ఇలాంటివి ఎన్నో మినహాయింపులు ఉన్నాయి.పాతకాలం నాటి అంకెలు.. ఆంక్షలు.. వీటిని ఏమీ మార్చకపోవడాన్ని 'పాలసీ' అని సరిపెట్టుకోలేము. ప్రభుత్వపు అనిశ్చితి వైఖరి ఇది అనే చెప్పాలి. గత నెలలో ట్రంప్ గెలుపు, తీసుకురాబోయే విప్లవాత్మక మార్పులు, వాటి తీవ్ర ప్రభావం మన ప్రజల మీద ఉంటుంది అని తెలిసినా స్పష్టత లేదు. అలాంటి పరిస్థితుల్లో వచ్చింది మన సీతమ్మగారి పద్దు. ఒక ప్రశ్న మాత్రం మారలేదు. అదేమిటంటే ఏది బెటర్? పాత విధానమా లేక కొత్త విధానమా? అయితే, నిస్సందేహంగా ప్రభుత్వ జోరు, హోరు, వైఖరి, ధోరణి అంతా కొత్త విధానం వైపే మొగ్గు చూపుతోంది. 'పొమ్మనలేక పొగబెట్టినట్లు' పాత విధానాన్ని ప్రోత్సహించలేదు. అది ఉంటుందా అని అడిగితే కొనసాగిస్తున్నాం అని అన్నారు ఆర్థిక మంత్రి. అయితే, కొన్ని తేడాలు, సలహాలు, సూచనలను తెలుసుకోవాలి. అవేమిటంటే..భారీగా మినహాయింపు పొందాలనుకునే వారికి పాతది మంచిది. వినియోగం వైపు మొగ్గు చూపించే వారికి కొత్త విధానం ఆకర్షణీయంగా ఉంటుంది. నిలకడగా, నిర్దిష్టంగా, నిశ్చింతగా ఆలోచించే వారికి పాతదే బెటరేమో? స్వతంత్రంగా వ్యవహరించాలి. సులువుగా ఉండాలి. అనువుగా ఉండాలి. కమిట్మెంట్ వద్దనే వారికి కొత్త విధానం బెటరు. మీ ఆదాయాన్ని లెక్కించండి. కంపల్సరీ సేవింగ్స్‌ని పరిగణనలోకి తీసుకుని ఆలోచించండి. ఇప్పుడు మార్కెట్లో ఎన్నో రెడీమేడ్ కాల్క్యులేటర్స్ ఉన్నాయి. అప్పుడు సరైన విధానాన్ని ఎంచుకోండి.

# ప్రపంచంలోనే అధిక బంగారు నిల్వలున్న దేశాలు

ప్రపంచ వ్యాప్తంగా బంగారానికి ఉన్న క్రేజ్ అంతాఇంతా కాదు. మన దేశంలో అయితే దీన్ని మరింత విలువైన లోహంగా భావిస్తారు. కొందరు బంగారాన్ని తమ గౌరవానికి సూచికగా భావిస్తే.. ఇంకొందరు దీన్నో పెట్టుబడి సాధనంగా చూస్తున్నారు. దాంతో దేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా పసిడికి డిమాండ్ పెరుగుతూనే ఉంది. ఇటీవల దీని తులంధర ఏకంగా రూ.88 వేలు దాటిపోయింది. త్వరలో బంగారం రేటు రూ.ఒక లక్ష కూడా చేరే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలాఉండగా, ప్రపంచవ్యాప్తంగా ఏయే దేశాల్లో అధికంగా బంగారం నిల్వలున్నాయో కింద తెలుసుకుందాం.

యునైటెడ్ స్టేట్స్ 8,133.46 టన్నులు
జర్మనీ 3,351.53 టన్నులు
ఇటలీ 2,451.84 టన్నులు
ఫ్రాన్స్ 2,436.94 టన్నులు
చైనా 2,264.32 టన్నులు
స్విట్జర్లాండ్ 1,039.94 టన్నులు
భారతదేశం 853.63 టన్నులు
జపాన్ 845.97 టన్నులు
తైవాన్, చైనా 422.69 టన్నులు
పోలాండ్ 419.70 టన్నులు



**చైనాలో భారీ బంగారు గని**

చైనాలోని హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్ జియాంగ్ కౌంటీలో ఇటీవల సుమారు రూ.7,09,577,16,96,000 విలువైన ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు నిల్వల గనిని కనుగొన్నారు. ఈ నిక్షేపం వాంగు గోల్డ్‌ఫీల్డ్స్‌లో బయటపడినట్లు తెలియజేస్తున్నారు. ఇక్కడ భూగర్భ శాస్త్రవేత్తలు 2,000 మీటర్ల లోతు వరకు విస్తరించిన 40 బంగారు నిక్షేపాలను గుర్తించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం వీటిలో కనీసం 300 మెట్రిక్ టన్నుల బంగారం ఉందని తేలినట్లు సమాచారం. 3,000 మీటర్ల వరకు విస్తరించిన లోతైన ఈ గనిలో మరింత నిల్వలు ఉండవచ్చని అంచనా. దాంతో ఇందులో మొత్తంగా సుమారు 1,000 మెట్రిక్ టన్నుల వరకు బంగారం ఉంటుందని కొన్ని మీడియా సంస్థలు తెలిపాయి.


# డిజిటల్ ఇన్‌ఫ్రాపై పెట్టుబడులు పెట్టాలి

నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి
రిమోట్ వర్కింగ్‌పై నిపుణుల అభిప్రాయాలు

ఐటీ రంగంలో రిమోట్ పని విధానంతో ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ప్రొఫెషనల్స్‌కు అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ మౌలిక సదుపాయాలపై మరింతగా ఇన్వెస్ట్ చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. అలాగే, అంతర్జాతీయ ప్రాజెక్టులను కూడా అందిపుచ్చుకునేలా ప్రొఫెషనల్స్ నైపుణ్యాలను మెరుగుపర్చడంపైనా, తగిన వేదికలను ఏర్పాటు చేయడంపైనా దృష్టి పెట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దేశ, విదేశ మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాల్లో శిక్షణ కల్పించేందుకు జాతీయ స్థాయిలో అయిదు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. రిమోట్ ఐటీ వర్క్‌తో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని నిపుణులకు అవకాశాలు లభించడంతో ఆదాయ ఆర్జన సామర్థ్యాలు మెరుగుపడి, సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని టెక్ మహీంద్రా సీవోవో అతుల్ సొనేజా తెలిపారు.

**సామర్థ్యాల వెలికితీతకు అవకాశం..**

చిన్న పట్టణాల్లోని ప్రతిభావంతుల సామర్థ్యాలను వెలికి తీసేందుకు డిజిటల్ ఇన్‌ఫ్రా, విశ్వసించతగిన ఇంటర్నెట్ కనెక్టివిటీ, కొత్త నైపుణ్యాల్లో శిక్షణా కార్యక్రమాలు అవసరమని జ్ఞానిడాట్‌ఏఐ సీఈవో గణేష్ గోపాలన్ చెప్పారు. సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను పటిష్టం చేయడం, పరిశ్రమలో భాగస్వామ్యాలను పెంపొందించడం మొదలైనవి చిన్న పట్టణాల్లోని ప్రొఫెషనల్స్ అంతర్జాతీయంగా పోటీపడేందుకు ఉపయోగపడగలవని వివరించారు.




Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332